ANDHRA BHOOMI SECUNDERABAD Phone No. 74003.

ఉదయం ★★ Regd. A-309.

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

110499

ఆంధ్రభూమి ప్రకటనరేట్లు

క్యాజుయల్ 99 అం॥ వరకు

కంట్రాక్టు	కాలం అం॥ 18	4–00
100 అం॥ 12 నెలలు	,,	3–00
కంపెనీలు హైకోర్టు నోటీసులు	,,	6–00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	,,	4–00

ఆంధ్రభూమి చందారేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28–00	రు. 23–00
అర్ధ సంవత్సరానికి	రు. 15–00	రు. 12–00
మూడు నెలలకు	రు. 8–00	రు. 6–25

సంపుటి : 3 సంచిక 90 ★ సికిందరాబాద్ 1-1-1963 మంగళవారం ★ 6 పేజీలు 7 నయా పైసలు

'పెకింగ్ తాజా మెమొరాండమ్‌లో కొత్త బెదరింపు ఏదీ లేదు'

"యుద్ధవిరమణ" స్థిరంకాదని పదేపదే అనేకసార్లు మాటలుమార్చిచెప్పారని నెహ్రూ వివరణ

సరిహద్దు పరిస్థితిపట్ల మనవైఖరిలో మార్పేమీ లేదని స్పష్టీకరణ

ప్రధానినూతనసంవత్సర శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, డిసెంబరు 31 (పి. టి. ఐ.)

ప్రధాని నెహ్రూ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో పాల్గొన్న విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

75 నిమిషాలపుపాగిన పత్రికా గోష్ఠి అనంతరం విలేకరులకు శుభాకాంక్షలు తెల్పుతూ ప్రధాని ఇలా అన్నారు: సంతోషం అనేది అంత సంతృప్తికరమైన స్థితిలనే విషయం సంశయాస్పదమే. అయినప్పటికీ పత్రికావ్యక్తి, జీవితంలో సంతోషం పాలు కొంత తప్పక ఉండాలి.

పత్రికావిలేకరుల గోష్ఠిలో ప్రధాని ప్రసంగం

న్యూఢిల్లీ డిసెంబరు 31 (యు ఎన్ ఐ)

తమ ఏకపక్షపోరాట విరమణ స్థిరమైనది కాదని చైనీయులు ఇటీవల చేసిన హెచ్చరికద్వారా కొత్తగా వారు బెదరిస్తున్న దేమీ లేదని ప్రధాని నెహ్రూ ఇవాళ ఇక్కడ విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ వ్యాఖ్యానించారు.

చైనా మొదటినుండీ బెదరింపు ధోరణినే అవలంభిస్తున్నదని. అందుచేత సరికొత్త హెచ్చరిక ద్వారా వారు కొత్తగా బెదరిస్తున్న దేమీ లేదని శ్రీ నెహ్రూ అన్నారు.

చైనీస్ సరికొత్తలేఖ ఇవాళ ఉదయమే మెమొరాండంరూపంలో తమకు అందినట్టు ఆయన ధృవీకరించారు.

చైనా అక్టోబరు 20వ నేఫా ప్రాంతం పైన భారీ ఎత్తున దాడిప్రారంభించినపుడు జరిపిన పత్రికా విలేఖరులగోష్ఠి తరువాత ఇదే మొట్టమొదటిది. 90 నిముషాలవరకు వివిధ ప్రశ్నలకు ఆయన సమాధానాలిచ్చారు

సరిహద్దు పరిస్థితిపట్ల మన వైఖరి

సరిహద్దు పరిస్థితినిగూర్చి చెబుతూ ప్రధాని ఇలా అన్నారు:

భారత ప్రభుత్వంకు సంబంధించినంతమట్టుకు పరిస్థితి అలాగే ఉంది. ఉభయ పక్షాలు నవెంబర్ 8 పూర్వపు పరిస్థితిని పునరుద్ధరిస్తేనే చర్చలనాది మన స్థిరమైన అభిప్రాయం ఉభయ ప్రభుత్వాల అధికారులు చర్చించడానికి ముందు వారు నిర్వహించ వలసిన విధులేమిటో వారికి తెలిసి ఉండడం అవసరం.

త్వరలోనే మిగ్ విమానాల సరఫరా

రష్యన్ మిగ్ విమానాలు త్వరలోనే మనదేశానికి అందజేయ బడగలవని శ్రీ నెహ్రూ తమ విశ్వాసాన్ని ప్రకటించారు

ఈ సంవత్సరాంతం వరకో లేక 1963 జనవరి మాసారంభం వరకో రష్యా నుండి నౌకద్వారా ఈ విమానాలు పంపబడుతున్నాయని శ్రీ నెహ్రూ తెలియ జేశారు.

మిగ్ విమానాలను చైనీయులకు వ్యతిరేకంగా ఉపయోగించ వచ్చునా అని ప్రశ్నించగా, అవసరముంటే నిస్సందేహంగా ఉపయోగించ వచ్చునని ఆయన సమాధానం చెప్పారు.

అయితే వస్తున్న మిగ్ విమానాలు సంఖ్యలో చాలా పరిమితంగా ఉన్నాయని ఆ రకమైన విమానాలను మన దేశంలోనే నిర్మించడానికి అని ఉద్దేశింప [illegible] అన్నారు.

చైనాతో సరిహద్దులు కుదుర్చుకోవాలన్న ఏ షరతునైనా విధించి రష్యా మిగ్ విమానాలు సరఫరా జేస్తున్నదా అని ఒక విలేకరి ప్రశ్నించారు.

ఈ రెండిటికీ మైనా సంబంధ మున్నదని తాను భావించడం లేదని ఎందుచేతనంటే చైనా వ్యవహారం త్వరలో తెమలేది కాదని శ్రీ నెహ్రూ అన్నారు.

కొలంబో ప్రతిపాదనలు

కొలంబో సమావేశం ప్రతిపాదనలను గూర్చి చైనా నాయకులతో చర్చించేందుకు శ్రీమతి సిరిమావో బండారనాయకే పెకింగ్‌లో ఉన్నారు. కాబట్టి ఆమె ఇక్కడికి రావడానికి ముందు ప్రతిపాదనలను గురించి వ్యాఖ్యానించడం సమంజసంకాదు. శ్రీమతి సిరిమావో ఇక్కడికి జనవరి 10న చేరుకొంటున్నారు

ఈ విషయమై మరికొన్ని ప్రశ్నలకు సమాధానం చెబుతూ కొలంబో ప్రతిపాదనలు కొన్ని స్పష్టంగాను, కొన్ని అస్పష్టంగాను ఉన్నాయని, అస్పష్టంగా ఉన్న వాటిని గురించి శ్రీమతి బండారనాయకే ఇక్కడికి వచ్చిన తరువాత ఆమెతో చర్చల సందర్భంలో తెలుసుకొనగలమని శ్రీ నెహ్రూ అన్నారు.

ఇండియా పరిస్థితిని ఇంకా స్పష్టికరిస్తూ ఏకపక్షంగా చైనా చేసిన పోరాట విరమణ నిర్ణయాన్ని అమలుపరచడంలో ప్రతిబంధకం కాగల ఎట్టిచర్యా తీసుకొనకూడదన్న విధానాన్ని వాటిస్తున్నామేగాని చైనా ప్రతిపాదనలను అంగీకరించలేదని శ్రీ నెహ్రూ అన్నారు. మేము చైనాకు నేరుగా ప్రతిపాదనలు చేశామనికూడా ఆయన తెలిపారు. మన ప్రతిపాదనలను చైనా

(మిగాత 6వ పేజీలో)

ఎలిజబెత్ విల్ పై విమానదాడులు వార్తపై సమితిఖండన

ఐక్యరాజ్యసమితి, డిసెంబరు 31 (ఎ. యఫ్. పి.)

ఎలిజబెత్‌విల్ పై సమితి విమానాలు బాంబులువేసినట్లు పత్రికలు ప్రకటించినవార్తలు ఎంతమాత్రం నిజంకావని, నేడు సమితి ఒక ప్రకటన చేసింది.

సమితి విమానాలలో బాంబులను అమర్చటంగాని, లేక ఫైటర్ విమానాలు చర్యలు జరపడంగాని జరగలేదని సమితి ప్రతినిధి తెలిపారు.

షాంబే కటాంగా తిరిగిరాక

ఎలిజబెత్‌విల్, డిసెంబరు31(రాయిటర్)

కటంగా అధ్యక్షుడు షాంబే, ఎలిజబెత్‌విల్‌కు 200 మైళ్ళ దూరంలోఉన్న కొల్వెజాకి వేరుకున్నట్టు కటాంగా ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు ప్రకటించారు

శాలిస్బరీలోవిలేఖరులు షాంబే వెంట విమానాశ్రయానికి వెళ్లడానికి యత్నించారు కానిపోలీసులు వారిని ఆపేశారు

కామినా పట్టణ శివార్లలో పోరాటం

ఇంకా సాగుతునే ఉన్నట్లు సమితి వెల్లడి

లియోపాల్డ్‌విల్, డిసెంబరు 31 (ఎ.పి.)

కటాంగా వాయవ్య ప్రాంతంలోని కామినా పట్టణ శివార్లలో ఇంకా పోరాటం కొనసాగుతునే ఉన్నట్లు తమకు వార్తలు వస్తున్నవని సమితి కార్యాలయం నేడు ఇక్కడ తెలిపింది

మాజీ బెల్జియన్ స్థావరాల చుట్టూ ఉన్న సమితి సేనల పరిధి నుండి ఘనా సైనిక దళాలు విస్తృతంగా కామినా పట్టణాన్ని నిన్న మధ్యాహ్నం ఆక్రమించినట్లు సమితి తెలుపుతున్నది.

కాని లియోపాల్డ్‌విల్‌కు నేటి ఉదయం చేరిన సమాచారం ప్రకారం, నిన్న రాత్రివరకూ కామినా పట్టణంలో మూడు కటాంగా సైనిక దళాలు ఉన్నట్లు తెలుస్తున్నది.

కామినాకు 15 మైళ్ళ దూరంలో ఉన్న ఒక రోడ్డును, ఒక రైల్వేకూడలిని సమితి సైనికదళానికిచెందిన ఘనా సైనికులు వశపర్చుకొన్నట్లు తూర్పు దిశగా దాదాపు 10 మైళ్ళ రైలు మార్గాన్ని స్వీడిష్ దళాలు వశపర్చుకొన్నవని సమితి తెలుపుతున్నది.

ఐరిష్ దళాల కమాండరు కర్నల్ పాట్ డిలానీ, నిన్న ఉత్తర రొడీషియా సరిహద్దులలోనున్న "కివూషీ"ని వశపర్చుకొన్న వివరాలను తెలుపుతూ, పట్టణానికి రెండుమైళ్ళదూరంలోఉన్న ఒక వంతెనను ముగ్గురు కిరాయి సైనికులు ప్రేల్చివేసారని, అందువల్ల అర్రాతంకా ఐరిష్, భారతసైనికదళాలు అక్కడే నిలిచిపోవాల్సి వచ్చిందని తెలిపారు.

కాని సమితి సైనికులు కివూషీ పట్టణం వెలుపల ఎదురు కాల్పులుచేయలేదని, కివూషీపట్టణ మేయర్, పోలీసు కమీషనర్ తెల్ల జండాలతోవచ్చి సమితి సైనికులకు లొంగిపోయినారని, తరువాత వారు దూర శ్రవణ యంత్రాల ద్వారా సమితి "శాంతిప్రకటనను" పట్టణంలో ప్రచారంచేశామని మరొక ప్రత్యక్ష సాక్షి తెలిపారు.

అల్టిమేటమ్

కొత్త సంవత్సరం, మంగళవారం నాడు మధ్యాహ్నంలోగా, తమ విమానాలతో సహా కటాంగా పైలట్లు అందరూ, మనోనోవద్ద సమితి విమాన స్థావరాలవద్దలొంగిపోవాల్సిందని, ఐక్యరాజ్యసమితి నిన్న రాత్రి వారందరికి అంతిమ హెచ్చరిక చేసింది.

విదేశాంగశాఖలో పట్నాయక్ పని

యుద్ధసంబంధమైనదని ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 31 (పి.టి.ఐ.)

యుద్ధంలో సంబంధకల కొన్ని పనులపై ఒరిస్సా ముఖ్యమంత్రి విజయానంద్ పట్నాయక్ ప్రభుత్వానికి సలహాలిస్తున్నారని ప్రధాని నెహ్రూ నేడిక్కడ విలేకరులగోష్ఠిలో వెల్లడించారు.

విదేశాంగశాఖలో ఆయనకు అప్పగించినపనిగురించి ప్రశ్నించగా శ్రీ నెహ్రూ ఇలా అన్నారు: కొన్నిరోజుల క్రితం ఆయన ఇక్కడికి వస్తారు. తిరిగి భువనేశ్వర్‌కు వెళ్ళిపోతారు.

"ఎప్పుడు ఆయన అవసరంఉంటే అప్పుడు ఇక్కడికివస్తారు. ఆయనకు ఒక పదవిఅంటూ ఏదీ ఇవ్వలేదు ఆయన ముఖ్యమంత్రిగానే ఉన్నారు."

ఆయనచేసే ఏపని వివరాలు వెల్లడించడానికి వీలుకాదని మరోప్రశ్నకు సమాధానంగా ప్రధాని అన్నారు.

తటస్థదేశాల తాటస్థ్యం

భారత చైనా వివాదంలో "ప్రజాస్వామిక ప్రపంచం" ఇండియా సహాయానికి రాగా తటస్థ దేశాలు ఎందుకు [illegible] విషయమై ఒక విలేకరి ప్రశ్నించారు.

శ్రీ నెహ్రూ: తటస్థదేశాలు తటస్థంగానే ఉండాలి. ఇక మన సహాయానికి రావడం విషయమంటారా, ఎన్నో దేశాలు మనపట్ల సానుభూతిని ప్రకటించాయి పాతే సహాయం చేయగలస్థితిలోఉన్న దేశాలు చాలా తక్కువ అనే విషయం తెలియనిది కాదు.

"ప్రజాస్వామిక ప్రపంచం" మాత్రమే ఇండియా సహాయానికి ముందుకు వచ్చిన విషయం నిజం కదా అని విలేకరి అడిగాడు.

ఇండియా తటస్థ విధానాన్ని పునరుద్ఘాటిస్తూ ప్రధాని ఇలా అన్నారు: తటస్థ విధానమంటే సైనిక కూటాలలో సంఘటనలలో చేరకుండ ఉండటమే. నిష్క్రియ అని చెప్పాలంటే అంతే. అంటే అర్థం ఒక్కో అంశాన్ని దాని మంచి చెడ్డల దృష్ట్యా పరిశీలించడం. మీరో కూటమిలో చేరినట్టయితే మా సైనిక ఒప్పందం మిమ్మల్ని ఏదో ఒక మూలకు తోసేస్తుంది.

పశ్చిమ ఇరియన్‌లో ఇండోనీషియా పతాక ఆవిష్కరణ

హలాండియా, డిసెంబరు 31 (ఎ.పి.)

పశ్చిమ ఇరియన్ రాజధానిలో నేటి మధ్యాహ్నం గం 12–15 నిలకు ఇండోనీషియన్ పతాకను ఎగురవేశారు.

అంతకు పూర్వం 45 నిమిషాల క్రిందట డచ్ త్రివర్ణ పతాకను అవనతం చేయడం జరిగింది.

చైనా సేనల ఉప సంహరణ

దాదాపు పూర్తి అంటున్నట్టే నని నవ చైనా వార్తాసంస్థ ప్రకటన

టోక్యో డిసెంబరు 31 (ఎ. పి.)

హిమాలయాల ప్రాంతంలోని భారత చైనా సరిహద్దు పొడవునా సాంప్రదాయ సిద్ధమైన సరిహద్దు అని చెబుతున్న రేఖకు ఉత్తరంగానో లేదా సమీపానికి తమ సైనికుల ఉప సంహరణ దాదాపు పూర్తిఅయినట్టు కమ్యూనిస్టు చైనా నేడు ప్రకటించింది

చైనా జాతీయ రక్షణ మంత్రిత్వ శాఖ ప్రతినిధి పై విధంగా ప్రకటించారని నవ చైనా వార్తాసంస్థ రేడియో ప్రకటనలో పేర్కొనింది.

శ్రీమతి సిరిమావో పెకింగ్ చేరిక

తమ ప్రతిపాదనలు భారతచైనాలమధ్య చర్చలకు ప్రాతిపదికగా తోడ్పడగలవని వివరణ

పెకింగ్. డిసెంబర్ 31 (రాయిటర్)

కొలంబోలో జరిగిన ఏ కూటమికి చెందని ఆరు రాజ్యాల ప్రతిపాదనలను తీసుకొని సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే విమానంలో నేడిక్కడికి చేరుకున్నారు.

విమానాశ్రయంలో చైనా ప్రధాని చౌ ఎన్-లై, విదేశాంగ మంత్రి చెన్ యీ కొన్నివేల మంది జనం శ్రీమతి బండార నాయకేను స్వాగతం చెప్పారు.

ఈసందర్భంలో క్లుప్తంగా ప్రసంగిస్తూ చౌఎన్ లై శ్రీమతి బండారనాయకే పెకింగ్ ఢిల్లీ పర్యటన విజయవంతం కావాలని ఆకాంక్షవాన్ని ప్రకటించారు.

భారత చైనాలమధ్య ముఖాముఖి చర్చలకు దోడ్పడ వలసినదిగా ఆరు రాజ్యాల నభ శ్రీమతి బండార నాయకేను కోరినదని ఆయన అన్నారు ఈ కృషిలో శ్రీమతి బండార నాయకేను ఇతర ఆసియాఫ్రికా నాయకులను చైనా బలపరుస్తున్నదని ఈ ప్రయత్నాలు ఫలించగలవని ఆశిస్తున్నామని చౌఎన్ లై అన్నారు.

సమావేశ మిస్తు శ్రీమతి బండారనాయకే ఇలా అన్నారు. "నేను మీ దేశానికి సింహళ ప్రధాన మంత్రిగానే కాక కొలంబోలో కొన్ని రోజుల క్రితం జరిగిన ఏ కూటమిలో చేరని ఆరు రాజ్యాల ప్రతినిధిగా కూడా వచ్చాను. ఇప్పుడు అభిప్రాయభేదానికి గురి అయిన రెండు మిత్ర దేశాలకు సేవ చేయాలన్న ఆకాంక్షతో నా కోరికపై నాదేశంలో ఆ ఆరురాజ్యాలుసమావేశం జరిపాయి. అపరిష్కృతంగా ఉన్న సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోడానికి ఇండియా చైనాల మధ్య సంప్రదింపులు ప్రారంభింపజేయడానికి ఆ సంప్రదింపులకు ఒక ప్రాతిపదికను మేము సమకూర్చ దలచాము.

విమానాశ్రయంలో మంచు కురిసి చల్లని గాలి వీస్తున్నందున ప్రసంగాలు క్లుప్తంగా సాగినవి. శ్రీమతి బండారనాయకేను వెంటనే నల్లని లిమోసిన్‌లో నగరమధ్య భాగానికి తీసుకెళ్ళారు అక్కడ ఆమెకు స్వాగతం

(మిగతా 6వ పేజీలో)

ప్రస్తుతం తాను ఢిల్లీకి రావటం హానికరమని అయూబ్ ప్రకటన

కరాచీ, డిసెంబర్ 31 (పి.టి.ఐ.)

భారత పాకిస్తాన్ దేశాల మధ్య సంబంధాలు ఇప్పుడున్న పరిస్థితిలో తమ న్యూఢిల్లీ పర్యటన వల్ల మంచి చేయడానికి బదులు కీడు మాత్రమే చేయగలదని పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నేడు అన్నారు.

కాశ్మీర్ వివాద పరిష్కారం ద్వారా భారత, పాకిస్తాన్ దేశాలమధ్య సంబంధాలు బాగు పడడానికి అవకాశముండే పరిస్థితి నేతాము న్యూఢిల్లీని సందర్శించగలమని అయూబ్ అన్నారు.

ఒక ప్రకటనచేస్తూ అయూబ్ కాశ్మీర్ వివాద పరిష్కారం ద్వారా ఉభయ దేశాలమధ్య సంబంధాలు బాగుపడే అవకాశం ఉంటేనే తమ న్యూఢిల్లీ పర్యటనకు అర్థం ఉంటుందని అన్నారు.

రక్షణ నిబంధనల క్రింద ప్రముఖ కాంగ్రెస్ నాయకుని అరెస్టు

నౌగాంగ్, డిసెంబరు 31 (యు. యన్. ఐ.)

ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు శ్రీ హాజిరేబలిచౌదరిని నౌగాంగ్ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన మరో 12 మంది యితరులను భారత రక్షణ చట్టం క్రింద నిన్న రాత్రి పోలీసులు అరెస్టు చేసారు.

దీనితో ఇంతవరకూ ఈ జిల్లాలో భారత రక్షణ చట్టం క్రింద అరెస్టయిన వారి సంఖ్య 26 కు చేరింది.

దేశసేవకు పదవి అనవసరం

మీనన నిష్క్రమణపై శాస్త్రి వ్యాఖ్య

మద్రాసు, డిసెంబరు 31 (యు.ఎన్ ఐ)

దేశానికి సేవ చేయడానికి రాజకీయ వాదులు "పదవులను అంటిపెట్టుకొని" ఉండవలసిన అవసరం లేదని దేశ వ్యవహారాల మంత్రి శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి నేడిక్కడ అన్నారు.

చైనాతో పోరాటంలో ఇండియా పరాజయాలకు మాజీ రక్షణ మంత్రి శ్రీ వి. కె కృష్ణమేనన్‌ను ఎందుకు "బలిచేశారని" మద్రాసు రిపోర్టర్ల గిల్డ్ సమావేశంలో అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ శాస్త్రి తామూ ఒక సారి ఇలాగే బలి అయ్యామన్నారు.

"దేశానికి సేవ చేయడానికి దీర్ఘకాలంపాటు పదవిలో ఉండటం అవసరమ కాదని మనం గుర్తించాలి.

"మూడు రైలు ప్రమాదాలు జరిగినప్పుడు అందులో రెండు పెద్దవి–నేను పదవిలో ఉండటంలో అర్థంలేదని భావించాను. రాజీనామా ఇచ్చాను. ప్రధాని అంగీకరించారు.

చేయూతను చేజారి విడుచుకొన్న నిజాం

హైదరాబాదు, డిసెంబరు 31 (ఎ. యన్. యస్)

జాతీయ రక్షణనిధికి విరాళాలిచ్చే స్థితిలో తెమలని నిజాం సర్వాలన్నట్టు వచ్చిన వార్తలపై ఆయనకు పంపినమని అర్థర్లలో ఎక్కువ భాగం కేరళ రాష్ట్రం నుంచి వచ్చాయని, వీటన్నిటిని ఆయన నిరాకరించాడని, పోస్టు మాస్టర్ జనరల్ నేడు పత్రికా విలేకరుల సమావేశంలో వెల్లడించారు

ఈ మనీఆర్డర్లలో కొన్ని యితర రాష్ట్రాల నుంచి కూడా వచ్చాయని, వీటిలో చాలా భాగం మరీ చిన్న మొత్తాలవి. కొన్ని సయితం పైసల మొత్తాలు కూడా ఉన్నాయనీ అన్నారు.

అత్యవసరపరిస్థితివల్ల ప్రజాస్వామ్యంపై దుష్ప్రభావం పడలేదు

ప్రధాని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 31

గత పదేళ్ళుగా కామునిర్మించినప్రజాస్వామిక సంస్థలు సాంప్రదాయాలపై అత్యవసర పరిస్థితివల్ల రాగల దుష్పరిణామాల గురించి ఆలోచించారా అని నేడిక్కడ విలేకరుల గోష్ఠిలో ప్రధానిని ప్రశ్నించడం జరిగినది.

శ్రీ నెహ్రూ: అత్యవసర పరిస్థితి వల్ల ఆ ప్రభావం ఉంటుందని నేనను కోను. ఇంత వరకైతే అదేంలేదు. అదంతా పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. ఎటువంటి పరిణామాలు వస్తాయనేదాన్నిబట్టి ఉంటుంది. ఎందుకంటే యుద్ధం అనేదే ప్రజాస్వామిక విధానాలకు, సాంప్రదాయాలకు పొసగదు ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ యుద్ధ నిర్వాహం చేయాలంటే చాలా యత్నం అవసరం.

ఉప ఎన్నికల వాయిదాను గురించి ప్రశ్నించగా ప్రస్తుతం దేశభక్తిని బాటిపై వినియోగించడం సాంఘనీయం కాదని భావించి వాయిదా చేశామని ప్రధాని అన్నారు

కమ్యూనిస్టుల అరెస్టు

చైనాకు వ్యతిరేకంగా తీవ్రంగా అభిప్రాయ ప్రకటన చేసిన కమ్యూనిస్టులను కూడ అరెస్టు చేశారని విలేకరులు రాగా ప్రధాని ఈ అరెస్టులు రాష్ట్ర ప్రభుత్వాలు చేశాయని కొన్నిసందర్భాలలో అవసరమైన దానికన్న ఎక్కువ చర్యలు గైకొనబడి ఉండవచ్చునని ప్రధాని అన్నారు. వారి వ్యక్తిగత ప్రవర్తనను పరిశీలించి విడుదల చేస్తారు.

ఎక్కడా పెద్దసంఖ్యలో జనాన్ని అరెస్టుచేయడం మాకు ఇష్టంలేదు. కాని రక్షణ యత్నానికి అవరోధం కల్పించినవారిని దుష్ప్రచారం చేసేవారిని అరెస్టుచేయకతప్పదు. రక్షణ నిబంధనలుఉన్నవే అందుకు.

వ్యక్తిగతంగా కూడా ఆయన ఫలానా పార్టీ సభ్యుడన్న కారణంగా అరెస్టు చేయరాదు అని కూడా ప్రధాని అన్నారు.

కేంద్ర సహాయంలో 4 కోట్ల కోత

అధికార ప్రతినిధి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 31

1963-64వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం సహాయంలో సుమారు నాలుగు కోట్లు తగ్గవచ్చునని అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది.

వచ్చే సంవత్సరం ప్రణాళికా పథకాలకై ఖర్చు చేయదలచిన 50 కోట్ల మొత్తంలో 37 కోట్లు కేంద్రం సమకూర్చగలదని మొదట భావించారు.

ప్రస్తుతం అత్యవసర పరిస్థితి దృష్ట్యా కేంద్రం సహాయాన్ని 33 కోట్లకు తగ్గిస్తున్నట్టు ప్రణాళికా సంఘం సలహా దారు శ్రీ యం. యస్. శివరామన్ రాష్ట్ర ప్రణాళికా శాఖ అధికారులతో చర్చలకై గత వారం యిక్కడకు వచ్చిన సందర్భంలో తెలియ చేశారు.

కేంద్రం సహాయంలో కోత పడ్డదన్న వార్తలో మొత్తం పెట్టుబడి 50 కోట్లకు సంబంధించినంత వరకు ఏ విధమైన మార్పు ఉండబోదని రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులకు నేడిక్కడ పేర్కొన్నారు.

దేశంలో ఆయుధోత్పత్తికి అవసరమైన సహాయం

ఇండియా ప్రాధాన్యమివ్వగలదని ప్రధానినెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 31 (పి.టి ఐ.)

దేశంలో ఆయుధాల ఉత్పత్తికి వీలు కల్పించే విధమైన సైనిక సహాయానికి ఇండియా ప్రాధాన్యం ఇస్తుందని ప్రధాని నెహ్రూ నేడిక్కడ విలేకరుల గోష్ఠిలో అన్నారు.

ఇండియాకు ఆయుధ సహాయం చేయడంలో బ్రిటన్–అమెరికాలు దీర్ఘకాల ధృక్పథాన్ని అవలంబిస్తున్నాయా అని ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రధాని సైనిదంగా అన్నారు,

శ్రీ నెహ్రూ ఇలాఅన్నారు: వారి దృక్పథం ఏమిటని మీరునన్ను అడుగుతున్నారు. ఆ ప్రశ్నకు నేను సమాధానమివ్వజాలను ఎందుకంటే కేవలం స్వల్పకాలిక సహాయం కాలదన్న విషయం సుస్పష్టం దీర్ఘకాలికమైన దేమిటంటే చెప్పటం కష్టం అది పరిస్థితిలో వచ్చే మార్పులపై ఆధారపడి ఉంటుంది.

మిత్రదేశాలు ఇండియాకు ఇవ్వగల సహాయం రెండుమూడు రకాలుగా ఉన్నాయి కాని మనంవాడే ఆయుధాలు మన దేశంలో ఉత్పత్తి చేసుకోడానికి తోడ్పడే విధమైన సహాయానికి మనం ప్రాముఖ్యమిస్తాం. అదిమనం మనపైనే ఆధారపడగలగటానికే కాక, ఆర్థికంగా కూడా సహాయకారి అవుతుంది. యుద్ధ సామగ్రిని నిరంతరం విదేశాలనుండి కొంటూనే ఉండము మనమే చేసుకోవాలి అంటేమన ఆయుధ కర్మాగారాలలో వాటిని నిర్మించే యంత్రాలు కావాలి.

ఇక రెండవ రకం సహాయం మన దేశంలో నిర్మించలేని వస్తువుల సరఫరా.

దిక్కిన్ క్రానికిల్, ఆంధ్రభూమి జాతీయ రక్షణనిధికి

వసూలైన విరాళాల మొత్తం

రు. 1,89,691—64

మా పాఠకులకు

ప్రకటనదార్లకు అభిమానులకు

నూతన సంవత్సర

శుభాకాంక్షలు

"ఆంధ్రభూమి"

సందర్శించండి

అఖిల భారత పారిశ్రామిక పదర్శనము

హైదరాబాద్

1963 జనవరి 1 నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు

కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖామంత్రి

శ్రీ ఎస్. కె పాటిల్

ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తారు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

శ్రీ ఎన్. సంజీవరెడ్డి అధ్యక్షత వహిస్తారు

రక్షణకృషిలో సహకరించండి–జాతీయ రక్షణనిధికి

రోజు రు. 500/- విరాళమివ్వడానికి తోడ్పడండి (EX-63-12)

పంచాంగం

మంగళవారం

1-1-1963

శ్రీ శుభకృత సంవత్సర పుష్య శుద్ధ షష్ఠి రాత్రి 9-33 వరకు. పూర్వాభాద్ర తెల్లవారుజామున 4-37 వరకు, వర్జ్యం ఉదయం 11-55 మొదలు 1-36 వరకు.

(ఇంగ్లీషు సంవత్సరాది)

వ్యాపారస్తులకు:- మెండుగా రాబడి లభించడం, ప్రత్తినూలు తేజీ మందగించును. తేజీ అవకాశాలు మార్పులుండవు.

రైతులకు:- మామూలు. చదును చేయుట, గట్లు బాగుచేయుటకు అనుకూలము.

మంచిచెడ్డలు:- బంధు మిత్రులను సందర్శించుటకు, దేవతా కార్యాలకు, షాపింగులకు, హోటళ్ళకు వెళ్ళుటకు, సంఘ రాజకీయాలకు, వ్యవహారజయములకు విశేషాలకు, పోటీలకు, స్పెక్యులేషన్‌కు మంచిది. ప్రయాణాలకు ప్రతికూలము.

అదృష్టసంఖ్యలు:- 3-8-9

ఆంధ్రభూమి

మంగళవారం 1 జనవరి, 1963

నిష్క్రమణ : ప్రవేశం

1962 సంవత్సరానికి వీడ్కోలు. 1963కు స్వాగతం.

లాంఛనప్రాయంగా అలా పలుకడం సంప్రదాయంగాని, మనం వీడ్కోలిచ్చినా యివ్వక పోయినా 1962 కాలగర్భంలో కలిసిపోయింది. స్వాగతం పలికినా పలుకక పోయినా, 1963 ప్రారంభమైంది. చక్రనేమి క్రమాన కాలం అనంతంగా తిరుగుతూనే ఉంటుంది. తన సౌలభ్యం కోసం మానవుడు కాలాన్ని రకరకాలుగా విభజించుకుంటూంటాడు.

ప్రపంచ జనాభా 279 కోట్లలో 87 కోట్ల ప్రజానీకానికి నేడు ఉగాది. క్రీస్తు శకపు క్యాలెండరు యించుమించు ప్రపంచమంతా వ్యవహారంలో ఉందికనుక అన్ని దేశాలలోనూ. అన్ని మతాల వారికీ జనవరి, పండుగ దినం. వ్యవహార జగత్తులో ఆ క్యాలెండరే కొలమానం కనుక అత్యంత ప్రముఖమైన దినం.

భారతదేశ చరిత్రలో 1962 అనేది భావి తరాల వారు కూడా మరువడానికి వీలులేని అత్యంత విషాద సంవత్సరం శతాబ్దాల వెనుక నుండీ దుర్భేద్యమై పెట్టని కోటవలె మనల్ని సంరక్షిస్తూన్న హిమాలయాది చరిత్రలో మొదటి సారిగా గండి పడింది హిమసానువుల మధ్య నుండి కమ్యూనిస్టు చైనా ముష్కరుడు దారి చేసుకుని మన దేశంపైకి దండెత్తి వచ్చాడు. 1962 ఆఖరి పాదంలో ఆ అఘాయిత్యం జరిగి చరిత్ర గతినే మార్చివేసింది. చారిత్రక ప్రభాత వేళలనుండి నేటి వరకూ. భారత భూమిపై దాడి చేసినవారు వాయువ్యం నుండి వచ్చారు. అస్సామ్ కొసనుండి వచ్చారు లేదా సముద్రాలమీదుగా వచ్చారు. అంతేగాని ఎన్నడూ హిమాలయాలను చీల్చుకొని రాలేదు. నేటికి చైనా-కమ్యూనిస్టులు ఆ పని చేయగల్గారు. టిబెట్టును కబళించి నందువల్ల వారికది సాధ్యమైంది. టిబెట్టు విషయంలో మన పాలకవర్గపు రాజ్యతంత్రం దూర దృష్టిని ప్రదర్శించ లేకపోయింది.

గతం గతః. జరిగిన పొరపాటును తవ్వి తోడుకుని ప్రయోజనం లేదు. నేటి ప్రమాదాన్ని ధైర్యంగా ఎదుర్కొని. కోల్పోయిన మాతృభూమి భాగాన్ని తిరిగి వశపరచుకోవడమే మన కర్తవ్యం.

1962 మొదటి పాదంలో దేశంలో మూడవ జనరల్ ఎన్నికలు జరిగి. తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా, పార్టీ బలం క్రమక్రమంగా తగ్గుతూ వస్తున్నదని రుజువైంది పార్టీలోపల ఐకమత్యం మరీ ఎక్కువగా బీటలు వేసింది చీలికలు ఎక్కువయాయి. తత్ఫలితంగా కేంద్రంలోనూ. ముఖ్యంగా రాష్ట్రాలలోనూ మంత్రుల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. రాష్ట్రాల మధ్య కజ్జాలు ఎక్కువయాయి. దక్షిణాన మద్రాసులో ద్రవిడమున్నేట్ర కజగమ్ బలం ఎవరూ ఊహించలేనంతగా పెరిగి, పాలక వర్గానికి ఆందోళన కలిగించింది. మొత్తం మీద దేశంలో విచ్ఛిన్నకర శక్తులు చెలరేగి జాతీయైక్యత బలహీన పడింది. పెద్దలందరూ కంగారు పడి జాతీయ సమైక్యతను పెంపొందించడం కోసం ప్రత్యేకంగా పథకాలు వేసి కృషి ప్రారంభించారు. ఆర్థిక ప్రగతికోసం ఎన్ని ప్రణాళికలు పూర్తి చేసినా, వాటి ఫలం ఏ కొద్ది మంది చేతులలోనో పడిపోయి సామాన్య. మధ్య తరగతుల వారి దగ్గరికి రాకపోయేసరికి, అందరిలోనూ ఒక నైరాశ్యం ప్రబలింది.

అలాంటి స్థితిలో. అనుకోకండా చైనా కమ్యూనిస్టులు మిత్రద్రోహం చేసి వెన్నుపోటు పొడిచారు.

అంతవరకూ నిదానంగా ఉన్న జాతి ఒక్క సారిగా మేల్కొంది. కాశ్మీర్ నుండి కన్యాకుమారివరకూ బ్రహ్మాండమైన కదలిక వచ్చింది. జాతి యావత్తూ ఏనలేని ఐకమత్యాన్ని చూపించి. దేశానికి వచ్చిన ముప్పును ఎదుర్కోవడానికి ఐక్యకంఠంతో శపథం పూనింది. మామూలు వేళలలో ఎన్ని అపస్వరాలు పలికినా జాతి అంతా ఒక్క త్రాటిమీద నిలుస్తుందని ప్రపంచానికి రుజువైంది.

అనగా భారత ప్రజా సామాన్యంలో ఏమీ లోపం లేదు. ప్రతి సామాన్యుడూ ఒక వజ్రపు తునక. జాతి స్వాతంత్ర్యాన్ని కంటికి రెప్పవలె కాపాడుకుంటాడు ఎంతటి త్యాగానికైనా సంసిద్ధుడవుతాడు. సరియైన నాయకత్వం పాలకవర్గం ఉండి సరియైన లక్ష్యంవైపు నడిపిస్తే, ఎంతటి కష్టానికైనా ఓర్చి కృషి చేసే అపూర్వమైన మనుష్యశక్తి మనకు ఉంది. అంతకన్న దేశానికేం కావాలి?

ఏంకావాలంటే, సరియైన నాయకత్వం కావాలి. అప్పుడు ఎన్ని అగ్ని పరీక్షలకైనా తట్టుకుని జాతిసమస్తం అచంచలంగా నిలబడుతూంది. విజయ పరంపరను సాధిస్తుంది. సాధారణ సమయాలలో ఎన్ని చీలికజ్వాలలతో బాధపడినా, విపత్కర పరిస్థితి ఎదురైనప్పుడు శ్లాఘనీయమైన ఐకమత్యాన్నీ, త్యాగాన్నీ. ధైర్యస్థైర్యాలనూ భారతజాతి ప్రదర్శించ గలదని 1962 రుజువు చేసింది. ఆ రీత్యా 1962 మన చరిత్రలో అతి ముఖ్యమైన సంవత్సరం. జాతి దృక్పథంలో రసాయనకమైన మార్పు తెచ్చిన సంవత్సరం. అలాంటి మార్పుతో భారత దేశం 1963లోకి అడుగు పెట్టింది.

రాజకీయ పర్యావలోకనం

తలుచుకొంటేచాలు భయంవేసే 1962

అంతర్జాతీయ రాజకీయ రంగంలోని ప్రధాన శక్తులన్నీ తమ దృక్పథాలను ఆమూలాగ్రం పరిశీలించుకోవలసిన అగత్యాన్ని కల్పించిన మహత్తర పరిణామాలు 1962 సంవత్సర కాలంలో సంభవించాయి

ఇండియాపై చైనా వెన్నుపోటు

ఇండియాపై హఠాత్తుగా భారీఎత్తున చైనా జరిపిన దండయాత్రి యావత్ప్రపంచాన్ని విస్మయపరచింది.అంతర్జాతీయ రంగంలో స్నేహ సుహృద్భావాలనేవి ఎంతగా చంచలమైనవో అనే ఆందోళన కలిగి అన్ని దేశాలవారు ఇతర దేశాలతో తమ సంబంధాలను ఒక్కసారిగా పునఃపరిశీలించుకోవడం జరిగింది ఇండియా శాంతి సహనాలను, యుద్ధ వ్యతిరేకతను, మైత్రి సుహృద్భావాలపట్ల గాఢ తత్పరతను, సహజీవన సూత్రంలో గల అచంచల విశ్వాసాలను గుర్తెరిగిన వారందరికీ చైనాదాడి సంభ్రమాన్ని కలిగించినదనకతప్పదు. తట్టస్థ సహజీవన విధానాలకే ఈ సంఘటన అగ్నిపరీక్షగా తటస్థించిన దనడం నిర్వివాదాంశం. భారత దేశానికికూడా ఇదొక విధంగా అగ్నిపరీక్ష. ఏమరుపాటున ఉండగా చైనా విరుచుకుపడడంతో విస్మయం వల్ల తొలుదొలుత కొంత చెమకంజ వేసినా, త్వరలోనే యావజ్జాతి సమైక్యమై మాతృదేశ రక్షణకు నిలచినది.

అంతర్జాతీయ రంగంలో వివేకానికే విజయం

అంతర్జాతీయ రంగం పెను తుపానుల వంటి పెక్కు సంఘటనలు చెలరేగి ప్రపంచ యుద్ధమే తప్పదాఅని పించినా తుదకు ప్రాక్పశ్చిమ కూటాల అగ్రనాయకులు వివేకంతో మెలగడంతో ఎంతటి క్లిష్టపరిస్థితులైనా మంచువలెనే విడిపోయాయి క్యూబా పరిణామాలే దీనికి తార్కాణం క్యూబా సమస్య అమెరికా రష్యాలమధ్య అణ్వస్త్ర యుద్ధమే తప్పదాఅనిపించిన ఘడియలు లేకపోలేదు. కృశ్చేవ్. కెన్నెడీల సమయస్ఫూర్తి విజ్ఞతవల్ల సహేతుకమైఖరి శాంతి. సుహృద్భావాలకే గెలుపు ఒనగూడింది.

స్వతంత్ర ఆల్జీరియా అవతరణ

సప్తవర్ష స్వాతంత్ర్య సంగ్రామం ఫలితంగా 130 సంవత్సరాల పెత్రించి పాలనా బంధాలను ఛేదించుకొని ఆల్జీరియాస్వతంత్ర్య దేశంగాఅవతరించింది. ఆల్జీరియాసమస్యాపరిష్కారంలోకూడా

ఆర్. వి. బి. శర్మ

అటు డిగాల్ ఇటు బెన్ బెల్లా బెన్ ఖెడ్డా వంటి జాతీయ వాదులూ సామరస్య ధోరణిలో మెలగడంవల్ల శ్వేత జాతి రహస్య సైనికోద్యమం వంటి విషసర్పానికి సైతం కోరలు పెరికి వేయడం సాధ్యపడింది.

ఎట్టకేలకు లావోస్‌లో శాంతి స్థాపన

ప్రచ్ఛన్న యుద్ధంలోని ఇరుపక్షాల వారి పరోక్ష ప్రేరణలవల్ల లావోస్‌లో రేగి యుద్ధ జ్వాలలు కూడా ఈ సంవత్సర కాలంలోనే సమసి ఆదేశంలో శాంతి స్థాపన జరిగింది. ప్రపంచ రాజ్యాలన్నీ సత్సంకల్పంతో చిత్త శుద్ధితో యత్నిస్తే మానవోన్మాద ఫలితంగా చెలరేగిన జ్వాలలను అదుపులోకి తేవడం సాధ్యమని రుజువైనది. లావోస్ సమస్యవల్ల విదేశ జోక్యం విషఫలితాలు నగ్న రూపంలో సాక్షాత్కరించాయి. ఇంతా జరిగిన మీదట పరాయి జోక్యం తగదని జనీవా సభ నితిగరపింది. లావోస్‌లో ప్రధానిఖామా నాయకత్వాన తటస్థ ప్రభుత్వం అవతరించింది.

ఇరియన్‌లో సమితి పతాకం

స్వతంత్ర ఇండోనీషియా అవతరించిన నాటినుంచి ఇరియన్ పశ్చిమ న్యూగినీ భవితవ్యం అనేది ఒక తీవ్ర సమస్యగానే ఉంటూవచ్చింది. ఇండోనీషియా పరిభుత్వం యుద్ధంద్వారానైనాసరే ఇరియన్‌ను విముక్తి చేయడానికి దృఢసంకల్పం పూనింది. హాలెండ్ అందుకు సిద్ధమే సేనలను మోహరించింది కాని అమెరికన్ రాయబారి ఎల్స్‌వర్త్‌బంకర్ వత్తిడిలో ఉభయులతో మంతనాలుజరిపి తక్షణమే ఇరియన్ సమితి పాలనలో ఉంచాలనీ రెండవదశలో ఇండోనీషియాకు అప్పగించాలని సూచించారు సమితిఆప్రతిపాదనసుఉభయులూ అంగీకరించారు తథాస్తుఅన్నది ఇరియన్‌లో సమితి ఒక వినూత్నం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది. వివాదంలోని ఉభయుల అంగీకారంతో ఇరియన్‌లో నేడు పౌరపాలనను నిర్వహిస్తున్నది.

వలస పాలననుంచి మరికొన్ని దేశాలకు విముక్తి

బెల్జియం ధర్మకర్తృత్వ పాలనమంచి రువాండా, బురుండీలకు బ్రిటన్ వలస పాలనమంచిఉగాండా స్వాతంత్ర్యాన్ని పొంది స్వతంత్ర రాజ్యాలుగా అవతరించాయి పోర్చుగీస్ సామ్రాజ్య వాదులలో మాత్రం దురహంకారత మాత్రం సడలలేదు అంగోలా మొజాంబిక్‌లలో హత్యా కాండ ఇంకా కొనసాగుతూనే ఉన్నది.

లాటిన్ అమెరికాలో ఏనాటి కానాడే ప్రభుత్వాల మార్పులు

ఇంతకు పూర్వం వలెనే లాటిన్ అమెరికన్ దేశాలు బ్రెజిల్ అర్జెంటైనా వగైరాలు నెలకొక సైనిక తిరుగుబాటువంతున జరుపుకొంటూనే, వచ్చాయి. బహుశా ఈ దేశాల నాయకులు కాస్ట్రోను తలుచుకొని పీడకలకంటూ మగత నిద్రలో మనుగడ సాగిస్తున్నారేమో.

(మిగతా 8వ కాలంలో)

★ విపులాచ పృథ్వీ ★

ఇలాంటివికోసమూ ఆగదు. చైనా యుద్ధం ముగిసి ముగియకముందే కాశ్మీరుపై చర్చలు అమీతుమీ తేలకముందే అంటై రెండు దిగడిపోయి పాతదయిపోయింది. ఆరవై మూడు పరుగున వచ్చి. కొత్తదయి పోయింది, పాత పాపనలు మరల్ని పూర్తిగా వదలనేలేదు. కొత్తగు బాధింపులు అలముకుంటున్నాయి.పాత సంవత్సరపు స్మృతులను నెమరు వేసుకుంటూ, క్రొత్త సంవత్సరానికి బాటలు పరిచేసుకునే ఈ సమయంలో విషాదోత్సాహాలు ఏకమై ఒక విధమైన ఉద్రిక్తత ఏర్పడడం సహజం; విచక్షణా జ్ఞానం లేని ఉద్రేకాన్ని పుచ్చుకుని గంతులువేస్తే అవి ఎలాంటి పరిణామాలకైనా దారితీయొచ్చును. అందుచేత వివేకాన్ని పుణికిపుచ్చుకొని, మన ఉద్రిక్తతను రంగరించుకుని రంగవల్లికలు తీర్చిదిద్దుదాం.

నిన్నటివరకూ మనం నేర్చిన గుణపాఠాన్ని ఈవేళకీమని మర్చిపోకుండా ముక్కున పట్టిన పరిజ్ఞానపు లాలీ దేయుకుందా, దాని ఆసరాతో క్రొత్త సంవత్సరాన్ని అందంగా మలుచుకుందాం. జాగేవి పాలే అయినా ఇకనుంచి మనం కళ్ళుమూసుకు త్రాగొద్దు. మనం చేసేది మంచిపని అనుకునే, మనం సమ్మేది మంచివాళ్ళనుకునే....కాని మనమనుకున్న ప్రతిది, మనంచేసే ప్రతిపనీ పరమసత్యమై కూర్చోదని తెలియజెప్పింది అరవై రెండు. తెలిసిన దానిని పోనీయకుండా పట్టి అట్టే పెట్టుకుని అమాయకత్వానికి, మూర్ఖత్వానికి మారుగా పనికాస్త్ని విచక్షణాజ్ఞానాన్ని పెంపొందించుకుందాం

నిన్నటివరకూ తెగమాట్లాడేసుకున్నాం. వినేవాళ్ళుకొరతయితే మనకుమనమే వాగేసుకున్నాం....ఏం లాభంచానిపుల్ల? మనవోళ్లే నొప్పి పెడుతున్నాయ్. ఈ నొప్పిపెట్టేవోర్లకు ఈరోజునుంచీ పట్టీలువేసుకుని, చేతులకు పని కల్పిద్దాం. ఇప్పటికే మనచేతులకు పని అలవాటు తప్పిపోయినట్టుగాఉంది. తొందరపడకపోతే ఆనక బాధ పడవలసి వస్తుంది. మంచిపనికి ఆలస్యం దేనికి?

మన పక్కవాడు మనకంటే చురుకెక్కువయి ఉత్సాహంతో ముందుకు పోతానంటే వెనక్కి లాగొద్దుమనం, నిన్నటివరకూ మనకున్న అలవాటు చొప్పున మన మూడు తెముల్చుకుని చురుకుగా ముందుకు పోదాం. లేకపోతే నిన్నటి సుడిగుండంలోనే చిక్కుకుని మనం అక్కడికక్కడే గిర్రున తిరుగుతూ ఉంటాం ఒంటరిగా..మిగతా ప్రవాహం ముందుకు క్రొత్తక్రొత్త ప్రదేశాలకు సరికొత్తగాప్రవహించుకు పోతూఉంటుంది.

వి. యస్. రమాదేవి

ఈ వేళ రేపటినైనా గడుపుదాం. కాని నిన్నటిని మాత్రం వద్దు. రేపటి ఒడులు చొక్కానైనా వేసుకుందాం కాని, నిన్నటి ఇరుకు చొక్కాని వేసుకోవద్దు. రక్తం పరిగా ప్రవహించదు. పూపిరి పలపదు. రేపటి ఒడులు చొక్కాకి సరిపడా పెరుగుదాం ఈ వేళ.

నిన్నటివరకు మనకు తోడుసిడగా ఉండి, మనల్ని ఒంటిగా చేసిపోయిన వాళ్ళని మనం మర్చిపోవద్దు. వెనుతిరిగి చూసుకుని. ఆనంద ప్రదమైన వాళ్ళ జ్ఞాపకాలను మనసులో పదిల పరచుకుని వాటిని మనసం చేసుకుంటూ, వారి తోడ్పాటును పదింతలుగా భావించుకుంటూ, సాగిపోదాం. దోవలో అడుపడే రాళ్ళనీ, రప్పల్నీ తొలగించుకుంటూ పోదాం. ఆ చేసే పనిని ఇష్టంతో ఆడుతూ, పాడుతూ చేద్దాం. క్రమే తెలియకుండా.

నిన్నటి వరకు కన్న పగటి కలలు ఈ వేళ తీలగా నైనా గోచరించడం లేదు. తేలిపోయే కలలు కనే తీరికే లేదుమనకిప్పుడు.చేతలరాళ్ళతో భావసౌధంతులు కడదాం బ్రహ్మాండంగా అణగి మణగి ఉన్న మన ప్రకృతి సంపదను అందులో భద్రపరుచుకుందాం.

ఎవరు మనకున్నా లేకపోయినా మనకు మనం ఉన్నాం. మన సంగతి మనమే చూసుకోవాలన్న సంగతి గుర్తుకు తెచ్చుకుందాం. ఎవరో మనకు తవ్వి నెత్తిన పెడతారు అని నోరు వెళ్ళబెట్టుకు కూర్చోకుండా మనమేదుండు వంచి కలిసి పనిచేద్దాం. మనం చేసే పని ఎవరి ఉద్ధరింపుకో అనుకొన్నట్లుగ చేరి వాజుగ చేయొద్దా....మన ఉద్ధరింపుకే.

నిన్నటి వరకు మనకు హద్దులు పెట్టుకోవడమే చేత కాలేదు. హద్దులు లేని మన ఓర్పుకి మన మంచితనానికి హద్దు లేర్పరచుకోవలసిన రోజు వచ్చింది. ఎక్కడో అక్కడికి హద్దు లేకపోతే, మనుగడే కష్టమయిపోతుంది. అందుచేత నేటి నుంచే మన మనుగడకి మార్గాలు,గమ్యాలు ఏర్పరచుకుందాం.

నిన్నటివరకు మనలో ప్రబలిన జాడ్యం జాప్యం. ఈజాప్యాన్ని మొదలంటా నరికివేసే మందు వేసుకుని అనుకున్నపనినిచెంటచెంటనే చేసుకుపోదాం. జాప్యానికి విరుగుడు కష్టించడం..... కష్టించి పనిచేస్తే మన బరువు మనకే తెలియనంత తేలికపడతాం... మనబరువు సమాజంమీదపేసి బ్రతికేటంత హీనత్వం మరొకటిలేదు మనలో ఏటక్కరం లేకపోయినా సమాజం కదిలిపోయేటంత పటిష్టంగా మనల్నిమనం తయారు చేసుకుందాం. మానవత్వాన్ని పెంపొందించుకుందాం. మానవజాతికే మనుగడ లేదేమో అన్నంతటి భయంకర కల్లోల పరిస్థితులకు ఈరోజు స్వస్తి పలుకుదాం.

అగ్రగామి రంగాలలో టిబెట్టుల బలి

దిరాంగ్, డిసెంబర్ 31

నిర్బంధంగా సమీకరించిన టిబెటన్ సైనికులను కామెంగ్ డివిజన్‌లోని పోరాటం జాతి దళలలో చైనా ముందుకు త్రోసినట్లు ఆ నాటి పోరాటం గురించి యిక్కడ అత్యధికులు సమాచారం దాచ్చా తెలుస్తున్నది.

అగ్రశ్రేణిలో ఉన్న చైనీస్ దళాలకు తీవ్రమైన నష్టం వాటిల్లింది. శత్రు సైన్యాలు కొండజాతి ప్రజల గ్రామాలను వదలి పెడుతూ వెడుతూ టిబెట్టు కాందిశీకుల శిబిరాలను తగులపెట్టి మరీ వెళ్ళారు. ఆ ప్రాంతాన్ని సందర్శించిన పత్రికా విలేకరుల బృందానికి ఒకనాడు శిబిరాలు వున్న ప్రదేశాలలో బూడిదగుట్టలతో మాత్రం కనిపించాయి.

టిబెటన్ సైనికులను అగ్రశ్రేణులలోనిలుపడం, టిబెట్టుకాందిశీకుల పట్ల ప్రదర్శించిన వైఖరి చూస్తే భారత పరిరక్షణ పోరాటంలో కొండజాతి ప్రజలను, టిబెటన్‌లను తమ ప్రజల పైనవే కాలు దువ్వడానికి చైనా యత్నించినట్లు కూచిస్తున్నది.

చైనా సైనికులు పశ్చిమ సానువుల నుండి బోమ్‌డిలాపై దాడి చేశారు. అయితే వారు అక్కడికి ఎట్లు చేరుకున్నదీ మాత్రం తెలియడంలేదు. బోమ్‌డిలాకు పశ్చిమంగా ఉన్న సానువుల నుండి చైనీస్ దళాలు ఛూకు ప్రాంతంపై దాడి సాగించారు.

చైనా దళాలు వివిధ కీలక స్థావరాలలో బహుళ సంఖ్యలో ప్రత్యక్షం కావడం భారత సైనికులకు ఆశ్చర్యం కొల్పింది.

సీలా యుద్ధం తర్వాత. కామెంగ్ డివిజన్‌లో ప్రధానంగాటం పోగా జరిగిన స్థావరాలు థేంబాంగ్, బోమ్‌డిలా, చెంగూ ఛూకూ ప్రాంతాలు.

తటస్థ బెర్లిన్ స్థాపన అవసరం

తూర్పు కమ్యూనిస్టు నాయకుని ప్రకటన

బెర్లిన్ (తూర్పువిభాగం)డిసెంబరు 31, (రాయిటర్)

జర్మనీలో శాంతి సంధి చేసికొని పశ్చిమ బెర్లిన్‌ను స్వతంత్ర తటస్థ నగరంగా మార్చుట ద్వారా బెర్లిన్‌లోని ప్రమాదభరిత పరిస్థితిని తొలగించాలని తూర్పు జర్మనీ కమ్యూనిస్టునాయకుడు వాల్టర్ అల్‌బ్రెట్ కృశ్చేవ్‌కు సూచించిన సూత్ర సంవత్సర సందేశపు తంతిలో అన్నారు.

పశ్చిమ బెర్లిన్ భావిస్థాయిని గూర్చి కమ్యూనిస్టుల నిర్వచనంలోని "నిస్సైన్యీకరణ" అనుమాటలు దీనిలో లేవు.

అతిముఖ్యమైన అంతర్జాతీయ సమస్యలను 1963 లో శాంతి యుత చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చునని తూర్పు జర్మనీ ప్రభుత్వ విశ్వాసమని ఆయన సోవియట్ ప్రధాన మంత్రికి తెలిపారు.

క్యూబా క్షిపణి స్థితిని గూర్చి చెపుతూ "యుద్ధోన్మాదంపై న్యాయదురాక్రమణ వ్యామోహంపై నా హేతు వాదానికి విచక్షణాశక్తికి విజయం కలుగుట" కృశ్చేవ్‌కు వ్యక్తిగతంగా కీర్తితెచ్చిందని హెర్ అల్‌బ్రెట్ అన్నారు.దీని వల్ల శాంతియుత సహజీవనమనే లెనిన్టు విధానాన్ని అనుసరించడంలో కూడా రెట్టింపు విజయం కలిగినట్లయింది.

కటాంగాలో ప్రత్యేక కమీషనర్

నియమించే విషయంపై కాంగో కేంద్ర ప్రభుత్వ యోచన

లియోపాల్డ్‌విల్, డిసెంబరు 30 (వి. యస్. పి.)

కటాంగాలో ప్రభుత్వ సర్వీసుల పునర్వ్యవస్థీకరణకు కాంగోలీస్ కేంద్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక కమీషనరును కటాంగా రాజధాని ఎలిజబెత్‌విల్ కూ పంపవచ్చునని కాంగో అధ్యక్షుడు కసావుబుతరవున ప్రభుత్వ ప్రతినిధిఒకరు ప్రకటించారు. ఎలిజబెత్‌విల్‌లో కాంగో కేంద్ర ప్రభుత్వ కార్య వ్యవహారాల పునరుద్ధరణవిషయం ప్రస్తుతం పరిభుత్వ పరిశీలనలోఉందని ఆ ప్రతినిధి తెలిపారు.

50 మంది పౌరుల మరణం

రెడ్‌క్రాస్ సంస్థ వెల్లడి

ఎలిజబెత్‌విల్, డిసెంబర్ 31 (రాయిటర్)

కటాంగీస్ సమితి సేనల మధ్య గత నాలుగు రోజులుగా జరుగుతున్న పోరాటంలో 50 మంది ఆఫ్రికన్ పౌరులు మరణించినట్లు ఇక్కడ రెడ్‌క్రాస్ సంస్థ పోలీసులు కనుగొన్నారు. ఇంకా మరి కొందరు మరణించి ఉంటారని కూడా వీరు తెలుపుతున్నారు.

ఉభయ పక్షాల కాల్పులకు గురి అయిన ఆఫ్రికన్ పట్టణాలలో మృతుల ఆచూకీకై గాలిస్తున్నారు.

కటాంగాలో నేడుండి పోరాటం సాగిస్తానని షోంబే హెచ్చరిక

సాలిస్‌బరీ, డిసెంబరు 31 (రాయిటర్)

కాంగోనుండి వెలి వేయబడిపోయిన కటాంగా రాష్ట్రం అధ్యక్షుడు మోయిసే షోంబే ఇక్కడ ఆదరాబాదరా ఏర్పాటుచేయబడిన ఒకపత్రికా విలేకరులగోష్ఠిలో పత్రికాగిస్తూ తాను "తుదివరకూ ప్రతిఘటించడానికి" కటాంగాలోనేఉండదలచినట్లు తన సంకల్పాన్ని ప్రకటించారు.

ఈ రెండు రోజులలో తాను తన సేనలను ఆయత్తం చేసుకోగలిగినట్లు షోంబే ప్రకటించారు. తాను కటాంగా నుండి పలాయనం చిత్తగించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టంగా తెలియజేశారు.

ఐక్యరాజ్యసమితితో కటాంగీస్ ఎన్నాళ్లు పోరాడుతారని పశ్నించగా ఆఫ్రికాయా స్వాతంత్ర్య పోరాటంకంటే ఎక్కువకాలంచాలా కటాంగీస్ తమ పోరాటాన్ని సాగించగలరని షోంబే అన్నారు.

"ఆఫ్రికాయా పద్ధతిలో మేం ప్రతిదాడి ప్రారంభించగలమని" షోంబే అన్నారు.

మరో ప్రశ్నకు సమాధానం చెపుతూ యూనియన్ మినరేపార్కాంతం మంతటినీ ఎందుకు ధ్వంసం చేయకూడదనికూడా షోంబే తిరుగు పశ్న వేశారు.

నైజీరియా మీదుగా సమితి విమానాలు

నైజీరియా(లాగోస్), డిసెంబర్ 31 (రాయిటర్)

నైజీరియా ప్రాంతంమీదుగా ఇరవై నాలుగుగంటలలో నోటీసుపైన తమ విమానాలను వెళ్ళడానికి సమితి చేసిన అభ్యర్థనను నైజీరియా తన ఆమోదాన్ని తెలిపింది.

ఇంతకుపూర్వం నైజీరియా మీదుగా సమితి విమానం వెళ్ళాలంటే 48గంటలు ముందు నోటీసు ఇవ్వవలసి ఉండేది.

కటాంగాలో సమితి సైనికచర్యల కోసం సమితి విమానాల రాకపోకల కొరకు ఈఏర్పాటు అవసరమైనది.

నెల్లూరు జిల్లాలో రెండు రోజులపాటు రక్షణనిధికి ఆరున్నర లక్షలు వసూలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

నెల్లూరు డిసెంబర్ 31

నెల్లూరు జిల్లాలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి చేసిన రెండు దినాల పర్యటనలో ఈ జిల్లా ప్రజలు రక్షణ నిధికై ఆరులక్షల యాభై వేల రూపాయలను వారికి సమర్పించారు దీనిలో ఈ జిల్లాలో మొత్తం ఎనిమిది లక్షల డెబ్బది రెండువేలనిధి వసూలైంది ఇది కాక 4000 గ్రాముల బంగారంకూడా నిధికి వసూలైంది. ఇంతకు పూర్వం ఈ జిల్లానుండి రు. 2,22,000రొక్కము 2271 95 గ్రాముల బంగారమూ నిధికి ఈయడం జరిగింది.

పొదిలి, కనిగిరి, వెలిగండ్ల, కందుకూర్, కావలి, గండవరం; అలూరు బుచ్చిరెడ్డిపాలెం, నెల్లూరులలో ఈ నెల 27, 28వ తేదీలలో జరిగిన బహిరంగ సభల్లో ముఖ్యమంత్రికి, వ్యవసాయపు నీరూ విద్యుచ్ఛక్తి శాఖల మంత్రికీ వేసిన పుష్పహారాలను వేలంవేసినందున రు 17,163 రక్షణనిధికి ప్రోగైనవి. ఈ క్రింది తెలిపిన వ్యక్తులు చూపిన ధరలకు ఆ హారాలను కొన్నారు:

శ్రీయుతులు కందుకూరు చిన కోటయ్య రు 1002 నాల్గడల బామనాయుడు రు.1.116, లింగారెడ్డి రామకృష్ణారెడ్డి రు. 1,116 గొట్టిపాటి కొండప నాయుడు రు. 1,116, దేవిరెడ్డి అనిల కుమార రెడ్డి, రు. 1,116, టి. వెంకటరామిరెడ్డి రు. 1,116, మూరంరెడ్డి వెంగారెడ్డి రు. 1 116, దేవిరెడ్డి శేషిరెడ్డి రు. 1,116, మూరంరెడ్డి రామ్‌రెడ్డి రు. 500, చిట్టిమూరు సుబ్బారామిరెడ్డి రు. 116, ఉస్మానలిఖాన్, ఎం. పి. రు. 2,500, మసూరు ఉల్లా ఖాన్ రు. 2,500, డి. గజ్జీనరసారెడ్డి రు. 1 116, మేనకూరు గోపాలకృష్ణారెడ్డి రు. 1,116.

శ్రీ బట్టిపాటి రామిరెడ్డి ఒక సైకిలును, ఒక చిన్న రేడియో పెట్టును నెల్లూరు బహిరంగ సభలో రు.1,120కు కొన్నారు.

నెల్లూరు సభలో మాజీ ఎం.ఎల్.ఏ శ్రీ పెళ్లేటి గోపాలకృష్ణారెడ్డి మన సైనికుల కొరకు ఒక ఆటోమేటిక్ ఆరుతూటాల రైఫిల్‌ను ముఖ్యమంత్రికి సమర్పించారు.

ముఖ్యమంత్రి శ్రీ వి. సి. సుబ్బారెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ శాసన మండలి డిప్యూటి చైర్మన్ శ్రీ జి. యస్ రాజుల వెంబడి ఈ నెల 28వ తేదీన గండవరం అల్లూరు, బుచ్చిరెడ్డి పాలెం గ్రామాలకు వచ్చి ఆయా జిల్లా రక్షణ కమిటీల ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభల్లో ఉపన్యసించారు.

ఈ నెల 28న ముఖ్యమంత్రి గండవరంలోని పంచాయతి వారి గ్రామీణ నీటివరపరా పథకానికి ప్రారంభోత్సవ చేశారు. ముఖ్యమంత్రికి శాసన మండలి డిప్యూటీ చైర్మన్‌కూ గండవరంలోని ఉదయ కాశేశ్వరస్వామి దేవాలయ ధర్మకర్తలు ఘనమైన స్వాగతమిచ్చారు నెల్లూరులోని హిందూ దేవాదాయ ధర్మాదాయ అసిస్టెంటు కమిషనర్ శ్రీ డి. నందగోపాలరెడ్డి ముఖ్యమంత్రికి పట్టు శాలువను బహూకరించారు:

గండవరంలోని సభలో కొవ్వూరు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ దోడూరు శ్రీనివాసులురెడ్డి కొవ్వూరు జిల్లాకు పశ్చిమలు నుండి పోగైన రు. 50 000-కు ఒకగ్రాముమూ 1012 గ్రాముల బంగారాన్ని సమర్పించారు. అక్కడికక్కడ గూడా ముఖ్యమంత్రికి విరాళాలు అభించాయి.

ఈ నెల 28వ తేదీన అల్లూరులో జరిగిన బహిరంగసభలో అల్లూరు జిల్లా రక్షణ సంఘం వారు జమ చేసిన రు. 15,166- ముఖ్యమంత్రికి సమర్పించారు. అల్లూరు పశ్చిమ అసుపత్రిలోని మెడికల్ ఆఫీసరు డాక్టరు వి కృష్ణారావు ముఖ్యమంత్రికి రు 8346-ను 64గ్రాముల బంగారాన్ని సమర్పించారు. శ్రీ వి. సుబ్బరామములు నాయుడు ముఖ్యమంత్రికి స్వాగతం తెలిపారు

నెల్లూరు బహిరంగసభలో ఈ క్రింది వ్యక్తులూ సంస్థలూ ఇచ్చిన విరాళాలను ముఖ్యమంత్రికి సమర్పించడం జరిగింది సదర్శనమ్మ మహిళా సభ రు. 14 000- రక్షణ సంఘ సభ్యురాలు శ్రీమతి ఆర్. దమయంతీదేవి ఇచ్చిన 456 గ్రాముల బంగారాన్ని, రోటరీ క్లబ్బు పక్షాన శ్రీ ఆర్. ఎల్. రెడ్డి రు. 10 000-నూ, శ్రీ బొడ్ల సుబ్బారెడ్డి నుండి రు. 10 000-నూ శ్రీ తిక్కవరపు రామిరెడ్డి కుటుంబ సభ్యులిచ్చిన రు. 12.6000-నూ

కటాంగానుమరో అల్జీరియాగా మారుస్తున్నారట

సమితిపై షోంబే ఆరోపణ

సాలిస్‌బరీ, (దక్షిణ రొడీషియా డిసెంబరు 31 (రాయిటర్)

ఐక్యరాజ్యసమితి కటాంగాలో కొత్త అల్జీరియాను సృష్టిస్తున్నదని కటాంగా అధ్యక్షుడు మోయిసేషోంబే ఆరోపించారు.

సమితి దళాల కాల్పులకు గురియై 75 మంది ఆఫ్రికన్లు హతమైనారని, 300 మంది గాయపడ్డారని షోంబే తెలియజేశారు.

- కటాంగా భూదగ్ధ విధానాన్ని అమలు పరుస్తుందని షోంబే ప్రకటించారు.

రాయల్ రొడేషియన్ ఏయిర్ ఫోర్స్ విమానంలో హఠాత్తుగా ఇక్కడికి వచ్చి సర్ రాయ్ వెలెన్‌స్కీతో రహస్య సమావేశం జరిపిన తరువాత పత్రికా విలేఖరులతో ప్రసంగించారు.

రాయ్ వెలెన్‌స్కీ గృహప్రాంగణంలో షోంబే పత్రికా విలేకరులతో ప్రసంగించారు.

క్రిస్మస్‌కు ఒకరోజు ముందు ఎలిజబెత్‌విల్‌లో సమితి హెలికాప్టరును కటాంగా సైనికులు కూల్చివేశారని సమితి అసత్యమైన ఆరోపణ చేస్తున్నట్టు షోంబే ప్రకటించారు.

హెలికాప్టర్ కటాంగీస్ స్థావరంపైన దాడిచేసింది కాబట్టి ఆ హెలికాప్టరును కింది. దింపివేయడం జరిగిందని సమితి కటాంగాపైన దాడిసలుపటానికి చాలా కాలంగా ప్రయత్నిస్తున్నసంగతి సర్వవిదితమేనని, ఎలిజబెత్ విల్ నుండి తనను తన ముఠ్రులను ఎక్కడికీ వెళ్ళనీయకుండా అవిడంతో ఈ దాడి ప్రారంభమైనదని షోంబే అన్నారు సమితి తమ దాడులను సమర్థించుకోవడానికే ఆరోపణకు పూనుకున్నదని కూడా ఆయన అన్నారు.

షోంబే పత్రికా విలేఖరుల గోష్ఠిలో ఇంకా ఇలా పేర్కొన్నారు:

కటాంగీస్ తమను రక్షించుకోవడానికి తలపడినచోట్లల్లా సమితి కటాంగీస్ దాడులు జరుపుతున్నట్టు ప్రచారం సాగించింది. ఎలిజబెత్‌విల్‌లోని సమితి అధికారులు నన్ను సమాలోచనలకొసం పిలిచారు. కాని తీరా సమయానికి చర్చలు జరుపకూడదని చర్చలు ప్రారంభించాలని న్యూయార్క్‌ను డి స్పష్టమైన ఉత్తర్వులు వచ్చినట్టు వారు నాకు తెలిపారు.

సమితి మూడు కంపెనీలను నా ఇంటిని చుట్టుముట్టడానికి పంపింది నేను ఇంటికి తిరిగి రావడంతోటే నన్నుకూడ చుట్టుముట్టడం జరిగింది.

ఎలిజబెత్‌విల్ చుట్టూఉన్న ఆఫ్రికన్ గ్రామాలను ధ్వంసం చేసే ప్రయత్నం జేశారు. 150.000 ఆఫ్రికన్లు ఇదివరకే గ్రామాలను ఇళ్ళను వదిలివెళ్ళారు.

కటాంగా వ్యవహారం ఇంతటితో అగేదికాదు కాంగో లీస సంక్షోభం తిరిగి తలయెత్తింది. బలపూర్వకంగా పరిష్కారాన్నైనా రుద్దితేకటాంగాలో ఎవ్వరూ అంగీకరించటానికి సిద్ధంగాలేరు కాంగో సమస్య పరిష్కారం దూరంలో కన్పించటం లేదు కటాంగాలో ఇక ఏ ప్రభుత్వమూ శాంతిని నెలకొల్పజాలదు సర్ రాయ్ వెలెన్‌స్కీని సహాయం చేయవలసిందిగా నేను అర్థించలేదు కటాంగాలోనే ఉంటూ తుదివరకూ పోరాడగలనని నిర్ణయించుకున్నాను"

మద్రాసులోసున్నితమైన విద్యుత్ పరికరాల తయారీ

మద్రాసు, డిసెంబరు 31

మద్రాసులోని కర్మాగారంలో సున్నితమైన విద్యుత్ పరికరాలను తయారు చేయనున్నట్టు ఇంగ్లీష్ ఎలక్ట్రిక్ కంపెనీ ప్రకటించడంతో ఇంజనీరింగ్ పరిశ్రమలో భారత దేశం స్వయం సమృద్ధిని సాధించుతున్నదని వ్యక్తమవుతున్నది. ఈ కర్మాగారంలో కంట్రోల్ పానెల్స్ తయారు చేస్తారు. మద్రాస్ శివార్లలో 27 ఎకరాలలో ఉన్న కర్మాగారంలో కర్మాగారం పేర్పడి అయిదు సంవత్సరాలైనది. తక్కువ వోల్టేజ్ ఫ్యూజ్ గేర్‌లను తయారుచేసే వారు ప్రారంభంలో పరిశ్రమలలో అట్టి ఫ్యూజ్‌గేర్‌ల గిరాకీ ఎక్కువై 1960కి ఉత్పత్తి నాలుగింతలు పెరిగినవి.

మద్రాస్ కర్మాగారంలోని 600 మంది పని వారిలో కొంత మంది సీనియర్ ఇంజనీర్లుతప్ప మిగతా అందరూ భారతీయులే 45 మంది స్త్రీలు ఈ కర్మాగారంలో ఇప్పుడు తయారవుతున్న పరికరాలు బ్రిటన్‌లోని ఇంగ్లీష్ ఎలక్ట్రికల్ కంపెనీలో తయారయ్యే పరంజామాకు సాటిగాఉంటవి.

ఈయేటి రిపబ్లిక్ దినోత్సవాలు

తక్కువఖర్చుతో నిర్వహణ

న్యూఢిల్లీ డిసెంబరు 31

జాతీయ అత్యవసర పరిస్థితిదృష్ట్యా 1963 జనవరి మాసంలో రాజధానినగరంలోజరిగే భారతరిపబ్లిక్ దినోత్సవాలు జాతీయ అత్యవసర పరిస్థితిదృష్ట్యా అతి సామాన్యంగా నిర్వహించబడతాయి దేశరక్షణకృషికి ఆటంకాయం కలుగకుండేందుకుగాను అనవసరపు ఖర్చు అంతా తగ్గించడ, బయటనుంచి మంచి వసువులు రావడం కనీసపు మేరకు తగ్గించడం జరుగుతుంది, పొదుపు విషయంలో మనం ఏర్పరచుకొన్న ప్రమాదదృష్ట్యా ఈయేటి రిపబ్లిక్ దినోత్సవాలలో మామూలుగాఉండే ఆర్భాటం ప్రత్యేక ఆకర్షణ ఉండవు.

జానపద నృత్యఉత్సవం ఈయేడు నిర్వహించరు అయితే దానికి బదులుగా జాతీయ రక్షణనిధి సహాయార్థం వైజ్ఞానిక పరిశోధనా, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ జనవరి 27వ తేదీన ఒక సాంస్కృతిక ప్రదర్శన ఏర్పాటు చేస్తుంది. జనవరి 23 వ తేదీన హిందీ కవిసమ్మేళనం. 24 వ తేదీన ఉరూ ముషాయిరా లాల్ ఖిల్లాలోనూ, జనవరి 25 వ తేదీన ఆకాశవాణి అడిటోరియమ్‌లో అఖిల భారతీయ కవిసమ్మేళనం జరుగుతాయి.

జనవరి 26 వ తేదీన జరిగే విన్యాసంలో పాల్గొనే సైనికుల సంఖ్య పూర్వపు సంవత్సరాలలోకంటే తక్కువగా ఉంటుంది ఈయేడు రకరకాల పరిశోధనలు జరిగేగింపు భారత వైమానిక దళాల విమానాల విన్యాసాలు ఉండవు.

సంక్రాంతి పండుగదృష్ట్యా దుకాణాలకు, సంస్థలకు కొన్ని మినహాయింపులు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 31

సంక్రాంతి పండుగ దృష్ట్యా ఆంధ్ర ప్రాంతంలోని అన్ని దుకాణాలను సంస్థలను 1947 నాటి ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతం) దుకాణాలు సంస్థల చట్టంలోని కొన్ని సెక్షన్లనుండి 13 రోజులకోసం (జనవరి 8నుండి 15వరకు) ప్రభుత్వం మినహాయించింది.

ఈమినహాయింపు వల్ల ఒకనెల రోజులలోని ఏడేని ఒక వారపు సెలవు ఎప్పటికి ఉద్యోగులకు కంపెనీ సెలవుకా ఈవట్లలోని 31వ సెక్షన్‌లోని అంశాలకు అరుగుణ్యంగా ఓవర్ టైమ్ వేతనాలూ ఇస్తారు.

భారత, చైనాల మధ్య ముఖాముఖిచర్చలకు దోహదం:

కొలంబో ప్రతిపాదనలపై సిరిమావో ప్రకటన

హాంగ్ కాంగ్, డిసెంబరు (రాయిటర్)

భారత-చైనాలు వివాదాన్ని గూర్చి పరిష్కారానికి రావడానికి ముఖాముఖి చర్చలు జరిపేందుకు తమ ప్రతిపాదనలు తోడ్పడగలవని కొలంబో సమావేశంలో పాల్గొన్న ఆరుతటస్థరాజ్యాలు భావిస్తున్నాయని సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే ఇక్కడ ప్రకటించారు

శ్రీమతి సిరిమావో ఇక్కడ ఒక లిఖిత ప్రకటన జారీచేస్తూ కొలంబో సమావేశం ప్రతిపాదికగా ఉపయోగపడగలవని ఆమె తెలిపారు. సమావేశ ప్రతిపాదనలు నైనీస్ నాయకులకు అందజేయడానికి పెకింగ్‌కు బయలుదేరడానికి ముందు ఆమె తమ ప్రకటనను పత్రికా ప్రతినిధులకు అందజేశారు.

కొలంబో ప్రతిపాదనలు ఆరు తటస్థ రాజ్యాల నమిష్టి ఆలోచనల ఫలితమని కూడా ఆమె అన్నారు.

ఉభయదేశాల మధ్య మైత్రిని పునరుద్ధరించి ఆసియా భూభాగంలో యుద్ధ బీజాలను ఏరిపారవేయడం ద్వారా తమ ప్రయత్నాలు ప్రపంచ శాంతి నెలకొల్పడానికి దోహదం చేయగలవని ఆమె తమ ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

కమ్యూనిస్టు చైనా ప్రభుత్వాధికారులు ఆమెను పెకింగ్‌కు తీసుకపోవడానికి హాంగ్ కాంగ్ నుండి కాంటన్ వరకు ప్రత్యేక రైలు ఏర్పాటుచేశారు. కాంటన్ నుండి ఆమె పెకింగ్‌కు వెళుతారు. ఆమె పెకింగ్‌లో ఆరు ఏడు రోజులపాటు మకాంచేసి ఆ తరువాత ఢిల్లీకి వస్తారు.

గోవాలో ఉక్కు కర్మాగారం నెలకొల్పే సూచన

ఉజ్జయిని డిసెంబరు 30 (పి.టి.ఐ.)

విదేశాలనుండి లోగు దిగుమతి చౌకగా లభిస్తే పరిశ్రమ రంగంలో గోవాలో ఒక ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పే సూచన లున్నాయని భారీ పరిశ్రమల కేంద్ర డిప్యూటీ మంత్రి శ్రీ పి. సి. సెరిసిన్న ఇక్కడ విలేఖరులతో అన్నారు.

ఇందనం లభ్యం కానందువల్లే ఈ కర్మాగార స్థాపనను ప్రతిబంధక మేర్పడిందని ఆయన అన్నారు.

కాంగో పరిస్థితిని చర్చించాలి

రాల్ఫ్‌బంచ్‌కి సర్ పాట్రిక్ డీన్ విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి న్యూయార్క్, డిసెంబరు 31 (రాయిటర్)

ఐక్యరాజ్యసమితిలో బ్రిటిష్ ముఖ్య ప్రతినిధి సర్ పాట్రిక్ డీన్ నిన్న ఐక్యరాజ్యసమితి రాజకీయవ్యవహారాల అండర్ సెక్రటరీ డాక్టర్ రాల్ఫ్‌బంచ్‌ను కలిసికొని కాంగోపరిస్థితినిగూర్చి చర్చించారు. చర్చించిన విషయాల్లో దక్షిణ కొండిషియా లోని నాలిస్వరిలో మోయిసే షోంబే ఉనికినిగూర్చి ప్రధానంగా చర్చ జరిగిందని అధికార పూర్వకంగా తెలియవచ్చింది.

యుద్ధం ముగిసిన తర్వాత కటాంగా నాయకుడు కటాంగాకు తిరిగి వెళ్ళే విషయంపై ఆ ఉభయులూ చర్చించి ఉంటారని అనుకొంటున్నారు.

ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌కు జబులు చేసినందున వారు తమ యింట్లోనే ఉన్నారు. డాక్టర్ రాల్ఫ్ బంచ్ సీనియర్ సహాయకుడు యు.ఎన్. అధికారిగా అధికార కార్యాలయంలో ఉన్నందున వారిని అమెరికా ప్రధాన ప్రతినిధి అడ్లాయ్ స్టీవెన్సన్ నూ, అతని డిప్యూటీ ఫ్రాన్సిస్ ప్లింప్టన్‌కూడా కలుసుకొన్నారు.

భూమిపై పొరగురించి పరిశోధనలు

బాకూ, డిసెంబరు 31

నల్లసముద్రం, కాస్పియన్ సముద్రాల మధ్యభూభాగ ప్రాంతంలో భూమిపై క్రిందిభాగం 40-60 కిలోమీటర్లలోతున వున్నది. ఈ ప్రాంతంలో భూమిపై పొరగురించి పరిశోధనలు జరిపిన సోవియట్ విజ్ఞానశాస్త్రవేత్తలు యీ నిర్ణయానికి వచ్చారు.

భూమిపై పొరకు సంబంధించిన పరిశోధనలో పొరక్రింది భాగం విషయ ఒక క్లిష్టసమస్య నూనెనిధులకోసం అన్వేషణ జరిపేటప్పుడు యీ సమస్య యెదురవుతుంది.

మాస్కో, అఖర్ జైబాక్ లనుండి వచ్చే పరిశోధకదళాలు వచ్చేసంవత్సరం కూడా భూమిపై పొరనుగురించి పరిశోధనలు కొనసాగిస్తాయి. ఈ పరిశోధనలు ముఖ్యంగా నూనె, ఇంధన వాయువుల ఉనికినిగురించిజరుగుతాయి.

రష్యాలో బెర్ట్రాండ్ రస్సెల్ వ్యాస ప్రకటన

మాస్కో, డిసెంబరు 31

ప్రఖ్యాత బ్రిటిష్ విజ్ఞానశాస్త్రవేత్త తత్వశాస్త్రవేత్త, శాంతివాది అయిన బర్ట్రాండ్ రెస్సెల్ తన కొత్త పుస్తకం "మానవునికి భవిష్యత్తు ఉన్నదా" ప్రతినొక దానిని మాస్కోలోని ఆయన మిత్రుడు ఎకడమీషియన్ అలెగ్జాండర్ టోప్పియేవ్‌కు పంపించారు. టోప్పియేవ్ యీ గ్రంథంలోని ఒక ప్రకరణను "విజ్ఞాన శాస్త్రం మానవుడు" అన్న ప్రచురణలో ప్రచురించటానికి జూనె (విజ్ఞానం) ప్రచురణాలయానికి అందజేశారు. ప్రపంచంలోని ప్రముఖ విజ్ఞాన శాస్త్రవేత్తలు వ్రాసే సుఖ విజ్ఞాన శాస్త్ర వ్యాసాలు దీనిలో ప్రచురింపబడుతుంటాయి.

తమ వ్యాసం ప్రచురింపబడుతున్నందుకు ప్రచురణ కర్తలకు కృతజ్ఞతను తెలియజేస్తూ రస్సెల్ ఒకలేఖనువ్రాసారు "విజ్ఞానశాస్త్రం మానవుడు" రెండవ సంచికకు తనగ్రంథంలోని మరొకప్రకరణాన్ని పంపుతాపని కూడా ఆయన వ్రాసారు;

సముద్ర తరంగాలనుండి విద్యుచ్ఛక్తి

మాస్కో, డిసెంబరు 31

త్వరలో మురమాన్స్క్ రేవు నుండి ఒక వింతయిన నిర్మాణం సముద్రంమీద బయలుదేరుతుంది. అది నౌక కాదు. అది సముద్ర తరంగ విద్యుత్ కేంద్రం మొటమొదటి సముద్రతరంగ విద్యుత్ కేంద్రం బారెంట్స్ సముద్రంలో నికినలయా ప్రాంతానికి త్వరలో అందజేయబడుతుంది.

ఈ ప్రాంతంలో విద్యుత్ కేంద్రం సముద్రంలోకి దించబడి, బంగరు వేయబడుతుంది దానిలో యేర్పాటు చేయబడిన టర్బయిన్లు సముద్ర తరంగాల సహాయంతో తిరుగుతూ వుంటాయి

ఈ విద్యుత్ కేంద్రం యెలా పని చేస్తుందో చూచిన తర్వాత తెల్ల సముద్రంలో నిలుంబోవిస్కీ లిజెన్స్కీ ప్రాంతాల్లో కూడా సముద్రతరంగ విద్యుత్ కేంద్రాలు స్థాపించబడుతాయి.

పైలోమార్స్కియా సముద్రతరంగ విద్యుత్ కేంద్రం డిజైను అద్భుతంగా వుంటుంది. ఇది 14 మిలియన్ కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేస్తుంది.

భారతీయ యుద్ధ ఖైదీలు

రెడ్‌క్రాస్ సంస్థకు మరో 204 మంది వివరాలు తెలిపినట్టు ప్రకటన

హాంకాంగ్, డిసెంబర్ 31 (రాయిటర్)

యుద్ధ ఖైదీలుగా పట్టుబడిన భారతసైనికులలో 204మంది పేర్ల జాబితాను చైనీస్ రెడ్‌క్రాస్ సంస్థ నిన్న భారత రెడ్‌క్రాస్ సంస్థకు పంపినట్టు సమాచార వార్తాసంస్థ ప్రకటించింది.

ఇదివరకు అందచేసిన జాబితాలో 927 మంది భారత యుద్ధ ఖైదీల పేర్లు ఉన్నాయి. అదికాకుండా యిది అదనపు జాబితా అని తెలుస్తున్నది.

తూర్పు రంగంలో సేనల ఉపసంహరణ

1959 నవంబరు 7నాటి అధీన రేఖకు జరిగినట్టు చైనా రక్షణశాఖ ప్రకటన

పెకింగ్, డిసెంబరు 31 (రాయిటర్)

ఒక్క తవాంగ్ ప్రాంతంలో తప్ప భారతదేశం వైపు గల తమ తూర్పు సరిహద్దు ప్రాంత మంతటా తమ సేనలను ఇదివరకే 1959 నవంబరు 7 అధీన ప్రాంత రేఖనిలోపలికి ఉపసంహరించుకోవడం జరిగిందనితవాంగ్ ప్రాంతంలో కూడా ఆ ఉపసంహరణ నిన్న కొంత జరిగిందని ఇవాళటితో పూర్తి అవుతుందని చైనా ప్రభుత్వ రక్షణశాఖ ప్రకటించింది.

నేఫా ప్రాంతంలో ఏయే ప్రాంతాల నుండి తమ సేనలను ఉపసంహరించుకొన్నది. చైనీస్ రక్షణశాఖ ప్రతినిధి పేర్కొన్నారు.

పశ్చిమ రంగంలో (లద్దాఖ్) చిప్‌చాప్ నది, గాల్వాన్ నది కొంతకాలనుమాపాంగాంగ్ సరస్సు ప్రాంతాలలో కొన్ని స్థావరాలుతప్ప తక్కిన స్థావరాల నుండి కూడా తమ సేనలు ఉపసంహరించుకో నున్నట్టు ఆ ప్రతినిధి ప్రకటించారు.

ఒంగోలుప్రాంతంలో కలరా

ఒంగోలు డిసెంబర్ 31 (స్వ. వి.)

ఇక్కడకు 6,7 మైళ్ళ దూరంలోని ఇజమనమేలూరు. కరవది గ్రామాలలో కలరా సోకినట్టు వార్తలు అందాయి. ఇంతవరకు 13మందిని ఒంగోలుప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చటం జరిగింది

ఒంగోలు సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ యం. రామకృష్ణయ్య వాయిదు వ్యాధి నిరోధక చర్యలు గైకొనడానికి ఏర్పాట్లు చేస్తున్నారు

స్వామి కేశవయ్యజీ రేడియోప్రసంగం

మదరాసు, డిసెంబరు 31

స్వామి కేశవయ్యజి జనవరి 3, గురువారం సాయింత్రం 3-45 గంటలకు మదరాసు ఆలిండియా రేడియోస్టేషన్ "ఎ"నుండి "దైవశక్తి"నిగూర్చి ప్రసంగిస్తారు.

గృహ నిర్మాణ పథకం క్రింద ఒంగోలు మునిసిపాలిటీచే 92 వేలు కేటాయింపు

ఒంగోలు. డిసెంబర్ 31 (స్వ వి.)

స్వల్పాదాయ వర్గ గృహనిర్మాణ పథకం క్రింద 12 ఇళ్ళు కట్టే నిమిత్తం 91 8.0 రూపాయల అంచనాను ఒంగోలు మునిసిపల్ కౌన్సిల్ ఆమోదించింది.

రావల్పిండి చర్చల పట్ల ప్రధాని సంతృప్తి

నిర్ణయాలు తుదిరూపుదాల్చటికి స్నేహపూర్వక వాతావరణం ఏర్పడినట్టు వివరణ

న్యూఢిల్లీ డిసెంబర్ 31 (యు. యన్. ఐ)

ఇండియా పాకిస్తాన్‌ల మధ్య మంత్రుల స్థాయిలో గత వారం రావల్పిండిలో జరిగిన చర్చల పట్ల ప్రధాని నెహ్రూ నేడు సంతృప్తి వెలిబుచ్చారు. అయితే చర్చలు నిష్కర్షగాను, స్నేహపూర్వకంగాను జరిగాయన్న దృష్టితో మాత్రమే తాను సంతృప్తి వెలిబుచ్చుతున్నట్టు శ్రీ నెహ్రూ వివరించారు.

ఏ విధమైన నిర్ణయానికి రాకుండానే చర్చలు ముగిసినప్పటికీ చర్చలు ప్రారంభమైన నాటికంటే మరింత స్నేహపూర్వక వాతావరణంలో అవి ముగిసినట్టు యిక్కడ పత్రికా సమావేశంలో ప్రధాని పేర్కొన్నారు.

కాశ్మీర్ సమస్యపై ఇండియా పాకిస్తాన్‌ల విభేదాల గురించి వివరించడానికి శ్రీ నెహ్రూ నిరాకరిస్తూ ప్రస్తుత పరిస్థితులలో అటువంటి చర్చల వల్ల అనిశ్చితమైన పాక్ వైఖరి మారుతుందనగలదని అన్నారు.

మత ప్రాతిపదికపై కాకుండా మరొక పద్ధతిలో కాశ్మీర్‌లో ప్లెబిసైట్ నిర్వహణకు ఏదైనా మార్గం సూచించగలరా అని ఒక నిదేశ పత్రికా విలేకరి ప్రశ్నించగా "లేదు" అని ప్రధాని జవాబు చెప్పారు. కాశ్మీర్ వివాదం యావత్తు మత సమస్యగా తయారైందని అన్నారు శ్రీ నెహ్రూ.

మత ప్రాతిపదికపై ప్లెబిసైట్ ఇండియా, పాకిస్తాన్ ఉభయ దేశాలను హరాని చేకూర్చగలదని అందువల్లనే ఇండియా ఆ పద్ధతికి వ్యతిరేకిస్తూన్నదని ఆయన చెప్పారు.

అమెరికన్ ప్రచురణపై వ్యాఖ్య

పాకిస్తాన్‌కు కాశ్మీర్‌తో చట్టబద్ధమైన, సాంప్రదాయ సిద్ధమైన సంబంధాలు ఉన్నాయని సూచిస్తూ అమెరికా సమాచారశాఖ యిటీవల యిక్కడ విడుదల చేసిన ప్రచురణను గురించి ప్రశ్నించగా, శ్రీ నెహ్రూ క్రింది సమాధానం యిచ్చారు.

"అది రచించిన మహానుభావుడికి యీ విషయం గురించి యేమీ తెలియకపోవటం లేదు పాకిస్తాన్‌కు చట్టబద్ధంగా కాశ్మీర్‌తో ఏ విధమైన సంబంధాలు లేనేలేవు పాకిస్తాన్ నిర్మాణం తర్వాతనే చట్టబద్ధమైన సంబంధాల ప్రసక్తి ఉంటుంది. అంతకు పూర్వం సంబంధాలు అవిభక్త భారతదేశంతో మాత్రమే ఉన్నాయి పాకిస్తాన్ ఏర్పడ్డ తర్వాత కూడా చట్టబద్ధమైన సంబంధాలు లేవు"

జమ్ము-కాశ్మీర్ రాష్ట్రం యావత్తు ఇండియాలో అంతర్భాగమేననీ, యీ విషయాన్ని ఐక్యరాజ్య సమితి కూడా వాదావు అంగీకరించిందని యితర ప్రశ్నలకు సమాధానంగా ప్రధాని పేర్కొన్నారు.

అభివృద్ధి పొందుతున్న దేశాలకు సోషలిస్టు రాజ్యాలే విశ్వసనీయ మిత్రులు

మాస్కో, డిసెంబరు 31

సోషలిజం, కమ్యూనిజం భావాల ప్రభావం క్రింద ఆసియా ప్రజల జీవితంలో యెలాంటి ప్రమాండమైన మార్పులు వస్తున్నా, యీ తెలియజేస్తూ నేడు "ప్రవ్దా"ఒక ప్రముఖవ్యాసాన్ని ప్రకటించింది.

సోవియట్ రష్యాలో సోషలిజం విజయం కావటంతో ప్రపంచసామ్రాజ్యవాదానికి ముఖ్యంగా ఆసియాలో దాని ఆధిపత్యానికి పెద్ద దెబ్బతగిలింది, చైనా ప్రజారిపబ్లిక్, కొరియా ప్రజాస్వామ్య ప్రజారిపబ్లిక్ వియత్‌నామ్ ప్రజాస్వామ్య రిపబ్లిక్, మంగోలియా ప్రజారిపబ్లిక్ అస్తిత్వంలోకి వచ్చాయి.

కొత్తగాయేర్పడిన సర్వసత్తాధికార రాజ్యాలకూ, అభివృద్ధి పొందుతున్న దేశాలకూ సామ్రాజ్యవాద మే ప్రధాన శత్రువని "ప్రవ్దా" వ్రాసింది. ఇందుకు భిన్నంగా సోషలిస్టు దేశాలు పైన చెప్పిన దేశాలకు విశ్వసనీయమైన మిత్రులుగా వుంటున్నాయి.

ప్రజల ప్రయోజనాలను త్రికరణ శుద్ధితో ఆదరించేది కమ్యూనిస్టులు మాత్రమేననికూడా "ప్రవ్దా" వ్రాసింది

కవిశ్రీ కాటూరి వెంకటేశ్వరరావు మృతికి సంతాపసభ

హైదరాబాద్, డిసెంబర్ 31

తి. 26—12—62 న సుప్రసిద్ధ కవి శ్రీ కాటూరి వేంకటేశ్వరరావు గారు స్వర్గస్థులైనందున డాక్టరుగిడుగు వేంకటసీతాపతిగారి అధ్యక్షతన సంతాప సభ దక్షిణభారత హిందీ ప్రచారసభఆంధ్ర కార్యాలయ భవనములో జరిగినది.

డాక్టరు సీతాపతి (శ్రీ) కాటూరివారి గుణగణాలను ఉగ్గడిస్తూ వారు చేసిన కొద్దిపాటి రచనలూ, గ్రంథాలు అశేషకీర్తిని సంపాదించాయి. ఆ గ్రంథాలు ఆంధ్ర సాహిత్యంలో చిరస్థాయిగ నిలబడగల శక్తి గలిగినట్టివి. వారి రచనలు అమూల్యమైనట్టివి. ఆంధ్ర భారతి మంచి రత్నాన్ని పోగొట్టుకున్నది — అన్నారు.

శ్రీ ఉన్నవరాజు గోపాలకృష్ణయ్యగారు ఆంధ్ర జాతీయ కళాశాల పరిచయం దగ్గరనుండి దక్షిణభారత హిందీ ప్రచార సభతో ఉన్న సంబంధాలను వాటికృషిని గురించి వివరించారు

దక్షిణ భారత హిందీ ప్రచార సభ-ఆంధ్ర కార్యదర్శి, శ్రీ కట్టూరి లక్ష్మీనారాయణ శర్మ గారు శ్రీ కాటూరి వారు సరస్వతీ పుత్రులు ఆంధ్ర లోకానికి తీరని లోటు వారి మృత్యువు సభకు వారు చేసిన సహాయం మరువరానిదన్నారు.

శ్రీ అడవి శ్రీకృష్ణమూర్తి గారు ఉపన్యసించారు.

తరువాత ఒక తీర్మానంచేస్తూ ఆ తీర్మానంలో వారి కుటుంబానికి సానుభూతి అందచేయడానికి నిశ్చయించారు

దక్షిణ భారత హిందీ ప్రచార సభ కార్యకలాపాలలో అనేక విధములుగా అందునూ సాహిత్య విభాగమునకూ సమతి మాస పత్రికకు సంపాదక వర్గములో సభ్యులుగా ఈ సంస్థకు తోడ్పడిన వారును. సాహిత్య రంగంలో ప్రఖ్యాతులుగానుండి రచయితగాను ప్రసిద్ధి చెందిన వారును అయిన శ్రీ కాటూరి వేంకటేశ్వరరావుగారు తేది. 25-12-62 ఉదయం ఐదున్నర గంటలకు గుంటూరులో స్వర్గస్థులయినందుకు సభ వారు దుఃఖిస్తూ వారి కుటుంబమునకు తమ సానుభూతిని తెలియజేస్తూ వేంకటేశ్వరరావు గారి ఆత్మకు శాంతి కలుగజేయవలసినదిగా భగవంతుని ప్రార్థిస్తున్నారు.

టీచర్ల తొలగింపు నిర్బంధ విద్యాపథకానికి అవరోధం కాదు

మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ప్రకటన

హైదరాబాదు డిసెంబర్ 31 (పి టి ఐ.)

రాష్ట్రమంతటా అమలు పరచబడుతున్న ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య 1600 మంది టీచర్ల తొలగింపుతో అస్తవ్యస్తమైపోవటం లేదని రాష్ట్ర ప్రణాళిక శాఖా మంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి ఇవాళ ఇక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు

మెదక్ జిల్లాలోని ఒక బ్లాకు ఉదాహరణను తీసుకొంటూ ఆ బ్లాకులో నలుగురు టీచర్లనుమాత్రమే తొలగించడమైనదని కాబట్టి టీచర్ల తొలగింపు వల్ల ఈ పథకం నిర్వహణకు ప్రతిబంధకమేమీఉండదని ఆయన అన్నారు.

తొలగించబడిన టీచర్లందరూఉద్యోగాలు లేకుండా అల్లేఉంటారనికాదు. వారిని త్వరలోనే అవకాశం కలిగిన వెంటనే ఉద్యోగాలలోకి తీసుకోవటం జరుగుతుంది. ఎలాగైనా ట్రైనింగ్ పొందిన టీచర్లకొరత ఉంది. కాబట్టి వీరందరినికూడా ఉద్యోగాలలో తిరిగి నియమించే అవకాశం లేకపోలేదు:

నిర్బంధ ప్రాథమిక విద్యా పథకం కోసం మూడవ ప్రణాళికా కాలంలో కేటాయించిన మొత్తం పది కోట్లని మొదటి రెండు సంవత్సరాలలో అయిన వ్యయం రెండు కోట్లని కూడా డాక్టర్ చెన్నారెడ్డి తెలిపారు.

ప్రపంచం అంతట్లోకి పెద్ద టర్బయిన్

మాస్కో, డిసెంబరు 31

సైబీరియాలోని క్రాస్నోయార్స్క్ అల విద్యుత్ కేంద్రానికి లెనిన్ గ్రాడ్ లోహ యంత్రాగారం ఒక బహ్మాండమైన టర్బయిన్‌ను తయారు చేస్తున్నది

"ఇది ప్రపంచం అంతట్లోకి పెద్ద ఉర్బయినీగా వుంటుంది" అన్నారు యంత్రాగార చీఫ్ డిజైనరు టి ఎస్. కెగోలేవ్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ "దీని బరువు 1,200 టన్నులూ, రోటర్ వ్యాస రేఖ 7 5 మీటర్లూ, కెపాటీ 500.000 కిలోవాట్లు ఉంటాయి.

త్వరరలోనే డెనిసి నది మీద 500, 000 కిలోవాట్ల విద్యుత్ కేంద్రం స్థాపింపబడుతుంది."

పులితో సయాటలాడిన బాలుడు పోలీసు స్వాధీనం

హైదరాబాదు డిసెంబరు 31 (పి.ఎన్.ఎస్.)

నిన్న ఉదయం ఒక 14 సంవత్సరాల బాలుడు పబ్లిక్ గార్డెన్స్‌లోని ఒక పెద్ద పులిని కౌగలించుకోనేందుకు ప్రయత్నించడంలో ప్రజల్లో కల్లోలం బయలుదేరింది.

మోతీ అనే పేరుగల పులి తన బోనులో నిద్రపోతూ ఉండింది. ఈ బాలుడు దాన్ని పట్టుకొని దానికి నిద్రా భంగం కాపించాడు పులిరాజుకు కోపం వచ్చి బాలుని కొరుకబోవు సంతలో దగ్గరఉన్న ఇతర దర్శకులూ, జంతుశాల రక్షకుడూ ఆ బాలుని పులి దాపునుండి కాపాడారు. తనను పట్టుకున్న వారి నుండి తప్పించుకొని అతడు మళ్ళీపులి ఉన్న పంజరం వేపు పరిగెత్తాడు దీనితో అఖరుకు ఆ బాలుని సైఫాబాద పోలీసులకు అప్పజెప్పాల్సి వచ్చింది.

రైల్వే అధికారిని మోసగించిన నేరంపై 4నెలల కఠిన శిక్ష

ఒంగోలు, డిసెంబర్ 31 (స్వ.వి.)

తాను సి.ఐ.డి. పోలీసు అధికారినని చెబుతూ, ఒంగోలు-విజయవాడ స్టేషన్ల మధ్య రైల్వే అధికారిని మోసగించిన డి. శేషాచలం అనే వ్యక్తిని ఒంగోలు రైల్వే పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ మహబూబ్ హుసేన్ అరెస్టు చేశారు.

నిందితునికి నాలుగు నెలల కఠినశిక్ష విధించడం జరిగింది.

హృదయపూర్వక ఆహ్వానము

సకుటుంబ, బంధు, మిత్ర పరివారంగా వచ్చి చూడండి

కెనరా బ్యాంక్ ప్రత్యేక శాఖ

విజ్ఞానదాయకమైన ప్రచార భవనము

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనము, 1963, హైద్రాబాద్

ప్రదర్శన వివరాలు

"మొత్తాన్ని ఊహించు" పోటీ
ప్రవేశం ఉచితం
ఇది ఒక తమాషా! ఇది అతిసులభము!!
పదు ఆకర్షణీయమైన బహుమతులు
మీరూ ఒక బహుమతి పొందవచ్చును

హెచ్చు తరగతికి చెందిన భారతదేశ కరెన్సీ నోట్లు
రూ 10,000/-
రూ. 5 000/-
రూ. 1,000/-

మరియు నలుబదికి మించిన విదేశీ నాణెములు. కరెన్సీ నోట్లు. బ్యాంకు చెక్కులలో జరిగే ఫోర్జరీలు. మోసములను గుర్తించు విద్యుత్ యంత్రములు. చిల్లర నాణెములను ఇచ్చు యంత్రములు బ్యాంకులకు సంబంధించిన విషయములను తెలుపు కరపత్రములు ఇంకా ఎన్నెన్నో.....ప్రదర్శింపబడును

సంపూర్ణ సహకారము సంపూర్ణ రక్షణ

కెనరా బ్యాంక్ లిమిటెడ్

స్థాపితం : 1906


భారతీయ రిజర్వు బ్యాంకు
ప్రతి వ్యక్తి ఒక రూపాయి సమర్పించడమే
మన మాతన్ సంవత్సర సంకల్పం
ర

నెల్లూరులో స్టాబోర్డు ఫ్యాక్టరీకి ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి విలేఖరి)

నెల్లూరు, డిసెంబరు 31

ముఖ్యమంత్రి శ్రీ ఎన్ సంజీవరెడ్డి ఈ నెల 28వ తేదీ రాత్రి నెల్లూరులోని స్టాబోర్డు ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం చేశారు. మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ ఆర్. ఎల్. రెడ్డి ఈ సభకు అధ్యక్షత వహిస్తూ ముఖ్యమంత్రికి వ్యవసాయపు నీరూ, విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డికి స్వాగతం తెలిపారు.

ఫ్యాక్టరీని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి చిన్న తరహా పరిశ్రమలు ప్రజల్లో ఎక్కువ భాగానికి ఉద్యోగ వసతి కల్పించి జాతీయ ఆర్థిక జీవితంలో ప్రధాన పాత్రనువహిస్తూ ఉన్నాయని అన్నారు దేశపు పంచవర్ష ప్రణాళిక చిన్న తరహా పరిశ్రమలకు ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తున్నదనీ వారు తెలిపారు ఎక్కువ మంది పారిశ్రామికులు చిన్నతరహా పరిశ్రమలను స్థాపించుట కొరకు ముందుకువచ్చిన ఈ విషయంలో ప్రభుత్వం ఇచ్చే సహాయంవల్ల వారు లాభపడాలని అన్నారు మన రాష్ట్రం విద్యావిషయకంగా ఇతర రాష్ట్రాలకంటె వెనుకబడి ఉన్నదనీ అందువల్ల మన రాష్ట్రంలో విధిగా పారిశ్రామికీకరణ జరగవలసి ఉన్నదనీ తెలిపి ముఖ్యమంత్రి ఈ ఫ్యాక్టరీ సర్వవిధాలా విజయం కావాలని కోరారు.

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ మార్కెటులో స్టాబోర్డులకు ఉండే గిరాకిరీత్యా మన రాష్ట్రంలో ఇంకా ఎన్నో స్టాబోర్డుల ఫాక్టరీలు తెరవాల్సిన అవసరం చాలా ఉన్నదని అన్నారు. ఈసంస్థయొక్క యువ భాగస్థుల వాయకత్వంలో నెల్లూరు స్టాబోర్డు ఫ్యాక్టరీ అభివృద్ధి చెందగలదని ఆశిస్తూ వీరిని అనుకరిస్తూ ఇతరులు కూడా నెల్లూరు జిల్లా పారిశ్రామికీకరణకై ముందుకు రావాలని కోరారు

సేటు ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఐదు లక్షల ఋణంతో గూడా కలిసి ఎనిమిది లక్షల పెట్టుబడితో కొందరు యువకులు నెల్లూరు స్టాబోర్డు ఫ్యాక్టరీని స్థాపించారు ఈ ఫ్యాక్టరీకి ఏటా 1500 టన్నులఉత్పత్తి శక్తి ఉన్నది. ఉత్పత్తిలోని ఆధునిక విధానాలను అమలు పరచినచో దాని ఉత్పాదకశక్తి 3000 టన్నుల దాకా పెరిగే వీలున్నది

ఫ్యాక్టరీ యజమానులు ముఖ్యమంత్రికి సమర్పించిన మెమొరాండంలో ఈ ఫ్యాక్టరీని పైలటు ప్రాజెక్టు పథకం క్రిందికి తీసికొని దీన్ని సరుకులకు కొనుగోలుశాఖలతో అనుబంధంచేయాలని కోరారు

శ్రీ ఆర్. ఎల్. రెడ్డి కృతజ్ఞతలు అర్పించారు.

నిజామాబాద్ జిల్లాలో శ్రీ హెడా పర్యటన

హైదరాబాదు డిసెంబరు 31 ఎ.ఎన్.ఎస్

పార్లమెంటుసభ్యుడు శ్రీ ఎస్. సి. హెడా ఈ నెల 28 నుండి 29 దాకా తమ నియోజకవర్గంలో పర్యటన జరిపారు వారు ఆర్మూర్, బాల్కొండకి సాగర్, బోధన్, కోటిక్ నిజామాబాదు మున్నగు స్థలాల్లో బహిరంగసభలో మాట్లాడారు.

నిజామాబాదులో వారురోటరీక్లబ్బులోనూ, బహుళార్థసాధక ఉన్నతపాఠశాల విద్యార్థుల సమావేశంలోనూ మాట్లాడారు ప్రశ్నోత్తర ప్రజలు ఎన్నో ప్రశ్నలడిగి అస్సాంలో జరుగుతున్న సంఘటనలనుగూర్చి తమ శంకను వ్యక్తంచేశారు సామాన్యపౌరుల్లో కనబడుతున్న ఉత్సాహానికి శ్రీ హెడా చాల సంతృప్తిపొందారు

జాతీయ అత్యవసర పరిస్థితిలో అస్సాంలోనూ ఈశాన్య సరిహద్దుభాగంలోనూ ప్రజలు కనబరచిన స్థైర్యాన్ని శ్రీ హెడా కొనియాడారు. ఈ ప్రాంతంలోని ప్రజలు యుద్ధం జరుగుతూ ఉన్నప్పుడున్నూ ఆ తరువాత గాయపడినవారిని ఉపచారం చేయటంలోనూ మన సైనికులకు చాల తోడ్పడారని వివరించారు. ప్రతిచోటా నేపాలోని స్త్రీపురుషులు మన సైన్యాలకు తోడ్పడటానికి స్వయం ప్రేరణతో ముందుకు వచ్చియుద్ధ చేయని సిబ్బందిగా పనిచేశారని ఉగ్గడించారు. వారికొరకు వారి సామానులనూ ఆహారాన్నీ రేషనులనూ తీసికొనేపోయేవారని తెలిపారు అస్సాంలోని సాంఘిక కార్యకర్తలు ఆసుపత్రులను ఏర్పాటు చేయడంలోనూ ఇతర విధాల కూడా ఎన్నో సహాయాలు చేసి తోడ్పడ్డారని వారన్నారు.

ఆలీన విధానానికి విస్పష్టంగా అంతర్జాతీయ మద్దతు

మాస్కో, డిసెంబరు 31

ఆసియా ఆఫ్రికాలలోని సర్వసత్తాధికార దేశాల తటస్థ విధానం ఏ విధంగా పెద్ద దాడికి గురి అవుతున్నదో తెలియజేస్తూ "అబ్జర్వర్" వ్రాసిన ఒక వ్యాసాన్ని "ప్రవ్దా" నేడు ప్రకటించింది

సిరియాకు పోలియోమందు సరఫరా

మాస్కో, డిసెంబర్ 31

ఇటీవల సోవియట్ ప్రభుత్వం సిరియన్ రిపబ్లిక్ ప్రభుత్వానికి అనేకవేల పోలియోమందు మోతాదులను బహుమానంగా అందజేసింది ఈ మందుతో అనేకవేల బాలలను భయంకరమైన పోలియో వ్యాధినుండి కాపాడటంసాధ్యమయింది ఇదివరకు అయితే బాలలు బాధపడతారనే ఉద్దేశంతో పోలియోమందు మొతాదు పంచదార వుండల్లో పెట్టబడింది

పోలియోమందును పంచదార వుండల్లోపెట్టే పనిని నిర్వహిస్తున్న మాస్కోలోని యరాస్ కర్మాగారి ఫ్యాక్టరిని నూతన సీ వాక్సిన్ విలేఖరి సందర్శించారు ఫ్యాక్టరీ డైరెక్టర్ సోఫియా బాద్దుఖరోవా విలేఖరికి ఇలా తెలియ జేసింది:

"సోవియట్ దేశంలోని బాలలందరూ యీ పంచదార వుండలను తిన్నారు ఈపంచదార వుండలను మేము ఇతర దేశాలకు కూడా పంపిస్తున్నాము 1961 లో జపాన్ పదిలక్షల మోతాదుల మందును కొన్నది. దీనికి ముందు మేము క్యూబా, రుమేనియాగా జర్మన్ ప్రజాస్వామ్య రిపబ్లిక్, బల్గేరియా, సిలోన్ టోగో మొదలైన దేశాలకు యీ మందును సరఫరా చేశాము"

బాలిక చెవిపోగుల అపహరణ

హైదరాబాదు డిసెంబరు 30 (ఏ యన్ యస్.)

చాకర్ చౌస్ నుండి ఎవరో అపరిచిత వ్యక్తి ఒక చిన్న బాలికను ఎత్తుకుపోగా మరొకవ్యక్తి ఆ బాలికను తీసుకు వచ్చి వారింట్లో అప్పగించిన సంఘటన ఒకటి జరిగింది అయితే ఈలోపల ఆబాలిక చెవిపోగులు మాయ మైనవి. ఎవరో ఒక వ్యక్తి మిఠాయిలిస్తానని చెప్పి బుజ్జగించి ఆమె చెవిపోగులు తీసుకొంటుండగా ఏడిస్తే రాళ్ళతో కొట్టి చంపుతానని అవ్యక్తి బెదిరించాడట.

దక్కన్ క్రానికల్, ఆంధ్రభూమి జాతీయ రక్షణనిధి విరాళాలు

హైదరాబాదు, డిసెంబరు 31

దక్కన్ క్రానికల్, ఆంధ్రభూమి రక్షణనిధి పేరిట, జాతీయరక్షణనిధికి విరాళాలను పంపిన మరికొందరి దాతల పేర్లను ఈదిగువన ప్రకటిస్తున్నాము.

లోగడ వసూలైన మొత్తం రు 188 668-67.

నాయీబ్రాహ్మణసంఘం, హెయిర్ కటింగ్ సెలూన్స్, టిర్స్ అండ్ గుమాస్తాల అసోసియేషన్, సికిందరాబాదు	601-60
స్వామివివేకానంద విద్యాసంస్థ, హైస్కూల్ విద్యార్థులు నల్లకుంట, హైదరాబాదు	104-17
సీతారామాంజనేయ యువజనసంఘం, సభ్యులు, యితరులు, ఉప్పరబస్తీ, సాగర్ స్ట్రీట్, సికిందరాబాదు	101-00
శ్రీ యస్. యం. పటేల్, మెస్సర్స్ గుజరాత్ హిందూ హోటల్, సుభాషిరోడ్, సికిందరాబాద్ (ఎ పి. హోటల్స్ అసోసియేషన్ ద్వారా)	101-00
శ్రీ కె యస్. పాండే, ప్రొప్రైటర్, ఎవరెస్ట్‌లాడ్జి, (ఎ పి. హోటల్స్ అసోసియేషన్ ద్వారా) సికిందరాబాదు.	100-00
శ్రీ కే సత్యనారాయణ ఎం ఏ అసిస్టెంట్, ఎసెస్సర్ అండ్ కలెక్టర్. యం సి. హెచ్ సికిందరాబాదు.	15-00
మొత్తం	189 691-64

సికిందరాబాదులో సెలూన్ల యజమానుల పనివారల విరాళాలు

సికిందరాబాద్ డిసెంబర్ 31

సికిందరాబాద్ మొత్తము హెయిర్ కటింగ్ సెలూన్ యజమానులు, మరియు గుమాస్తాలు తమదుకాణాలను మంగళవారము 4-12 62 సెలవు రోజున తెరచి, ఆ దినము పనిచేసిన కష్టార్జితము రూ 800-00 పైన యిచ్చినారు కాని అందుకు తృప్తిపడక ప్రధాన కార్యదర్శి తిరిగి వెంటనే వ్యక్తిగతముగా విరాళాలు యిచ్చుటకు కోరినందువల్ల వచ్చిన మొత్తం రూపాయిలు 601-60న.పై దేశరక్షణ నిధికి సమర్పించినందులకు, నాయిబ్రాహ్మణ సంఘము యొక్క ప్రధాన కార్యదర్శి శ్రీ. ఉ. వి: మల్లయ్య హెయిర్ కటింగ్ సెలూన్ యజమానులకు, గుమాస్తాలకు వ్యక్తిగతముగా యిచ్చిన హార్దిక ధన్యవాదములు తెలుపుతు రక్షణనిధికి డబ్బునంపించారు.

శ్రీ కె సత్యనారాయణ, సరోజినీదేవిరోడ్. రు. 55-00 అక్సుపోర్ హేర్ డ్రెస్సర్స్, సరోజినీదేవిరోడ్. 25-50, టి.కె. నరసింహ, మరియు అక్సుపోర్డ్ హేర్ డ్రెస్సర్స్ మహాత్మాగాంధీరోడ్, రు. 22-00, ఓ. మల్లయ్య మరియు కారోనేషన్ హేర్ డ్రెస్సర్స్ మహాత్మాగాంధీరోడ్ రు. 14-65 ఓ.డి. యెల్లయ్య విజయ్ హేర్ డ్రెస్సర్స్ మహాత్మాగాంధీ రోడ్. రు. 11-25, బాలయ్య నేషనల్ హేర్ డ్రెస్సర్స్, రాష్ట్రపతి రోడ్. 11-00 పి. రామస్వామి రాష్ట్రీయ హేర్ డ్రెస్సర్స్, పాతజైల్ (మార్కెట్ రోడ్) రు. 11-00. కె. యాదగిరి బ్యూటీ హేర్ డ్రెస్సర్స్. మనోహర్ టాకీస్ ఎదుగర రు. 11-00, యం. గౌరయ్య వెల్లింగ్‌టన్ హేర్ డ్రెస్సర్స్ రాష్ట్రపతిరోడ్, 10-50, మల్లయ్య ఓ.కే. హేర్ డ్రెస్సర్స్, మనోహర్ టాకీస్ ప్రక్కన రు. 10-00, బి. పెంటయ్య హరి స్టూడియో, రాష్ట్రపతిరోడ్, రు. 10-00 యం. గౌరయ్య వెల్లింగ్‌టన్ (బ్రాంచి). రాష్ట్రపతిరోడ్, రు. 9-50, నారాయణ దీలక్సు హేర్ డ్రెస్సర్స్ మారెడ్‌పల్లి రు. 9-25, పి. క్రిష్ణా, విజై హేర్ డ్రెస్సర్స్, స్టేషన్ రోడ్. రు. 7-25, సత్యనారాయణ. అలంకార్ హేర్ డ్రెస్సర్స్ మహాత్మాగాంధీ 6.62 రోడ్ కారోనాయణ కొహినూర్ హేర్ డ్రెస్సర్స్ పాతజేలు(మార్కెట్ రోడ్)6-10 మోండాఆడ్డ మోండా బజారు 6-00 డ. దత్తాత్రేయ. ఇంటర్ నేషనల్ హేర్ డ్రెస్సర్సు, మనోహర్ వెనక 6-00 బాలనరసయ్య ఎవర్ షైన్ హేర్ డ్రెస్సర్స్. మార్కెట్ స్ట్రీటు, 6-00 యస్, బాలయ్య మెట్రో హేర్ డ్రెస్సర్స్. బాలనర్సయ్య, ఎవర్ షైన్ హేర్ డ్రెస్సర్స్ మార్కెటు రోడ్ 6-00 5-65 రాంక్రిష్ణ ఆనంద్ ఎవర్ షైన్ హేర్ డ్రెస్సర్స్.స్టేషన్ రోడ్. 5-50 వి. మల్లయ్య. బారింపటాలం రు. 5-25 వి. నరసయ్య క్రిష్ణా హేర్ డ్రెస్సర్స్ మహాత్మా గాంధీ రోడ్ రు. 5-00 యస్. శామ్‌రావ్. విక్టరీ హేర్ డ్రెస్సర్స్‌పార్కులైన్ రు.5-00 వెంకట నరసయ్య. హైహిండ్ హేర్ డ్రెస్సర్స్ రాష్ట్రపతి రోడ్ రు. 5-00 గోవిందరాజులు. స్టేషన్ రోడ్ రు. 5-00బోయిగూడ అడ్డ. బోయిగూడ రు. 5-00 బసవయ్య స్టేషన్ రోడ్ ఆల్బాహోటల్ ఎదుట) రు. 5-00 గోవిందస్వామి యంగ్ ఇండియా హేర్ డ్రెస్సర్స్ కవాడిగూడ రు. 5-00 మహాంకాళిఅడ్డ మహాంకాళి విధి రు. 5-00 ఎ. లక్ష్మివారాయణ, ఎరోజ్ హేర్ డ్రెస్సర్స్, స్టేషన్ రోడ్ రు. 5-00, జగన్నాథం, జగన్ హేర్ డ్రెస్సర్స్ మహాంకాళి స్ట్రీటు 5-00, మారెడుపల్లి అడ్డా, మార్కెట్‌పల్లి 5-00, పి. యాదగిరి, సలోమి హేర్ డ్రెస్సర్స్, వై. యం. సి. ఏ. రోడ్ రు. 5-00 యస్, యస్, పద్మారావు, కాలేజి హేర్ డ్రెస్సర్స్ రాష్ట్రపతి రోడ్ రు. 5-00 యస్ నరసింహ, కారోనేషన్ హేర్ డ్రెస్సర్స్ మహాత్మాగాంధీ రోడ్, 5-00, జి క్రిష్ణా, కారోనేషన్ హేర్ డ్రెస్సర్స్ మహాత్మాగాంధీరోడ్ రు, 5-00 యస్.నరసింహారావు, కారోనేషన్ హేర్ డ్రెస్సర్స్ మహాత్మాగాంధీ రోడ్ 5-00 కె. హంసరాజ్, ఆక్సుఫోర్డ్ హేర్ డ్రెస్సర్స్ మహాత్మాగాంధీ రోడ్ రు. 5-00, కె. పెంటయ్య, అలంకార్ హేర్ డ్రెస్సర్స్ మహాత్మాగాంధీరోడ్ రు. 5-00 కె. నరసయ్య, మహాత్మాగాంధీ రోడ్ రు. 5-00 ఎస్. శ్యామ్ రావు, పార్కులైన్, 5-00 మూసాఖాన్ బజార్ అడ్డ, మూసాఖాన్ బజార్ రు. 5-00 బ్లాక్ టవర్ గార్డెన్ అడ్డ బ్లాక్ టవర్ గార్డెన్ రోడ్ రు 5-00 డి. వై. యాదగిరి. బ్యూటీ హేర్ డ్రెస్సర్స్, మనోహర్ టాకీసు ఎదుట రు. 5-00. పి. క్రిష్ణా, స్టేషన్ రోడ్ రు. 5-00. ఎ. లక్ష్మివారాయణ, స్టేషన్ రోడ్ రు. 5-00. కె. గోవిందస్వామి, కవాడిగూడ రు. 5-00. నారాయణ. నేషనల్ హేర్ డ్రెస్సర్స్. మారెడుపల్లి రు, 4-25. కే.వి రాములు యువరెస్టు హేర్ డ్రెస్సర్స్. మారెడుపల్లి 4-25. నేషన్ అడ్డా, స్టేషన్ రోడ్ 4-00. కె నరసింహ. అజంతా హేర్ డ్రెస్సర్స్. మహాంకాళివీధి 4-00 దేవరయ్య, అడ్డా. మూసాఖాన్ బజార్ 4-00. బంజారి సర్వీసులు, ఆనంద్ హేర్ డ్రెస్సర్స్, బన్సీలాల్ పేట రు, 4-00. కె. లక్ష్మీనారాయణ. అజంతా హేర్ డ్రెస్సర్స్ మార్కెటు స్ట్రీటు రు. 3-75. ఎ. నాగయ్య మాడరన్ హేర్ డ్రెస్సర్స్. గాసుమండి రు. 3-25. ఆర్. యస్. బక్కయ్య రవి హేర్ డ్రెస్సర్స్, మైలారుగడ్డ రు. 3-00 పి హేన్. క్రిష్ణా. నల్లగుట్ట రు. 3-00 మోతిలాల్, గుజరాత్ హేర్ డ్రెస్సర్స్, సుభాష్‌రోడ్ రు. 3-00 కె. వెంకటస్వామి. సర్వోదయ హేర్ డ్రెస్సర్స్ చిలుకలగూడ రు. 3-00.

కె. యాదగిరి మనోహర్ టాకీసు రు 3-00, మాధవరావు. పద్మా మ్ హేర్ డ్రెస్సర్స్. రాష్ట్రపతిరోడ్ రు. 3-00, ఎం. వెంటయ్య. కారోనేషన్. మహాత్మాగాంధిరోడ్, రు 3-00 ఎ. నరసింహ అశోక సుభాష్‌రోడ్. రు. 3-00 డి. దత్తాత్రేయ ఇంటర్ నేషనల్ మనోహర్ టాకీసు వెనక రు 3-00. ఎస్. లక్ష్మన్. ఎక్సిబిట్ గాంధీ హాస్పిటల్ ఎదుట. రు. 2-55, వెంకటేశం అర్టు. చిలుకలగూడ రు. 2-25, కె. చిత్తయ్య. రిజిమెంటల్ బజారు. రు. 2-25. ఎస్. రామయ్య. ఫ్రెండ్సు రాష్ట్రపతిరోడ్ రు. 2-25, కె, లక్ష్మయ్య అశోక్. రు 2-25, డి నాగభూషణం జగన్ న్యూలోయి గూడ రు.2-05.నాగయ్య. శాంత్ సజన్ లాల్ స్ట్రీటు రు. 2-10, ఓ. వెంకటేశం అల్బాహోటల్ ఎదుట.రు 2-00 ఎస్. పుల్లయ్య. రిజిమెంటల్ బజారు. రు 2-00 కె. నరసింహాచిలకలగూడ2-12 కె. లింగయ్య చిలుకలగూడ 2-00 ఎ. సాయన్న చిలుకలగూడ 2-00 కె.రామస్వామి చిలుకలగూడ 2-00 కె. యాదగిరి చిలుకలగూడ 2-00 జి. లక్ష్మీనారాయణ జనతా హేర్ డ్రెస్సర్స్,ఉప్పరబస్తి 2-00 ఈ. వెంకటస్వామి నోబుల్ హేర్ డ్రెస్సర్స్మనోహర్ టాకీస 2-00 వి. పత్తయ్య వ్యాన్ హేర్ డ్రెస్సర్స్ మార్కెట్టు స్ట్రీటు రు, 2-00 వి, వెంకటస్వామి న్యూ హేర్ డ్రెస్సర్స్ రాష్ట్రపతిరోడు రు. 2-00 శివరాజ్ రాజ్‌కమల్ హేర్ డ్రెస్సర్స్ గాంధీ మండి రు 2-00 పి. నరసింహ బొంబాయి హేర్ డ్రెస్సర్స్సుభాష్‌రోడ్ రు. 2-00 జి. మల్లయ్య ముసాఖాన్ బజారు రు. 2-00 జి. వీరయ్య ముసాఖాన్ బజారు రు. 2-00 బెణుగోపాల్ న్యూ మాడరన్ హేర్ డ్రెస్సర్స్. మార్కెట్ స్ట్రీటు 2-00 ఓ. బుచ్చయ బన్సీలాల్ పేట్ రు. 2-00 పెంటయ్య నల్లగుట్ట రు. 2-00 ఈశ్వర్ రావు న్యూరాయల్ హేర్ డ్రెస్సర్సు, న్యూ బోయిగూడ రు.2-12 నరసింహ భారత్ స్టేషన్‌రోడ్ రు. 2-00 ఎస్. కె. రఘుపతి, కోఠి, మెట్టుగడ్డా రు. 2-00 యూ. గోపాల్ ఓ. కె. మనోహన్ టాకీస్ ప్రక్కన రు. 2-00 వి. నారాయణ ఓ. కే. రు. 2-00 వి. రామదాసు, ఇంటర్ నేషనల్ రు. 2-00 ఎస్. రామకృష్ణా ఆనంద్ స్టేషన్ రోడ్ రు. 2-00 పి. పుల్లయ్య, ఆనంద్ రు. 2-00 యాదగిరి, ఆనంద్ రు. 2-00 కే. వెంకటస్వామి, సర్వోదయచిలుకలగూడ రు. 2-00 కె. లక్ష్మీనారాయణ, అజంతా మార్కెటు స్ట్రీటు రు. 2-00 కె. సత్యనారాయణ, మారెడుపల్లి రు. 2-00 ఎస్. మాధవరావు, ప్రకాశ్ రాష్ట్రపతి రోడ్ రు. 2-00 కె. వెంకయ్య, న్యూ వరోజినిదేవిరోడ్ ఎ. బాబయ్య కవాడిగూడ రు 1-50 పెంటయ్య స్టైలిష్ హేర్ డ్రెస్సర్సు మెట్టుగడ్డా రు 1-50 యం. కిష్టయ్య న్యూబోయిగూడరు1-50 కుప్పుస్వామి కాలేజి హేర్ డ్రెస్సర్సు చిలకలగూడ రు1 50మూరెడుపల్లి అడ్డారు1-50 మోతిరాజులు గ్లోబు హేర్ డ్రెస్సర్సు స్టేషన్ రోడు రు 1-25 ఆర్. నారాయణ కవాడిగూడ రు 1-25 ఆర్, ఎన్. నరసింహ చిలుకగూడ రు 1 12 ఓ. నారాయణ బార్ బర్ బ్రిడ్జి రు 1-00 జి మళ్ళేశ బార్ బర్ బ్రిడ్జి రు 1-00 ఎస్ ఆగయ్య ప్యారడైజ్ గార్డన్ రు 1-00 వి. శాంతయ్య ప్యారడైజ్ గార్డన్ 1-0 టి. నరసయ్య ప్యారడైజ్ గార్డన్ రు 1-00 ఎస్. వెంకటనరసయ్య ప్యారడైజ్ గార్డన్ రు 1-00 ఎస్. రామస్వామి బైబిల్ హౌజ్ రు 1-00 పి. నరసింహ చిలుకలగూడ రు 1-00 చిలుకలగూడ అడ్డ చిలుకలగూడ రు, 1-00 కె. వెంకటయ్య చిలుకలగూడ రు 1-00 కె. మళ్ళేష చిలుకలగూడ రు. 1-00 కె. సత్తయ్య చిలుకలగూడ రు. 1-00 కె. శంకరయ్య చిలుకలగూడ రు. 1-00 కె. వెంకటేశం నామాలగుండు రు. 1-00 కె, మళ్ళేష నామాలగుండు రు. 1-00 ఎస్. బాలనర్సయ్య రాష్ట్రపతిరోడ్ రు. 1-00 రాములు నల్లగుట్ట రు. 1-00 పి రాములు డెక్కన్ ఎక్సిబిట్ హేర్ డ్రెస్సర్సు. 1-00 ఆర్.కిష్టయ్య నేషనల్ హేర్ డ్రెస్సర్స్. స్టేషన్‌రోడ్ రు. 1-00 ఆర్. రామలింగం నేషనల్ హేర్ డ్రెస్సర్స్. స్టేషన్ రోడ్ రు. 1-00 ఎస్. సత్యనారాయణ బన్సీలాల్ పేట్ రు.1-00 ఆర్ కిష్టయ్య కవాడిగూడ రు. 1-00 ఆర్. రంగయ్య. బైబిల్ హౌస్ రు 1-00; వి. అంజయ్య. రు. 1-00, ఆర్. పెద్దమల్లయ్య. రు 1-00, టి.ఎమ్. జగయ్య టి.ఎమ్ హేర్ డ్రెస్సర్సు. సుభాష్ రోడు రు.1-00. రాజయ్య రాజా. రు. 1-00 ఆర్. బుచ్చయ్య. నేషనల్ స్టేషన్‌రోడు రు 1-00. వినారాయణ మైలారుగడ్డ రు. 1-00, జి. సంజీవ. ఆక్సుఫోర్డు. ఎస్. యాదగిరి. రు.1-00, కె. వెంకటస్వామి. 1-00 వి. దశరథ్. రు. 1-00 డి. రాములు. రు. 1-00,ఎస్.బాలయ్య మెట్రోసుభాష్ రోడు రు. 1-00 పి. అంజయ్య. రు. 1-00 కె రాజయ్య విజై మహాత్మాగాంధీరోడ్. రు, 1-00 యెల్లయ్య. రు. 1-00.

మోతిలాల్ గుజరాత్ హేర్ డ్రెస్సర్సు సుభాష్ రోడ్ రు. 1-00 కె. అంజయ్య మహాత్మాగాంధీరోడ్1-00 వి. సత్తయ్య మార్కెటు స్ట్రీటు రు. 1-00 పి యాదగిరి. మనోహర్ టాకీస్ దగ్గర రు. 1-00 ఎమ్ లక్ష్మివతి, సరోజినిదేవి రోడ్ రు 1-00 జి. గురుపయ్య. విజై హేర్ డ్రెస్సర్సు స్టేషన్ రోడ్ రు. 1-00 జి. సత్యనారాయణ, రు. 1-00 ఎస్. సత్తయ్య, వెలింగ్‌టన్ రాష్ట్రపతి రోడ్ రు. 1-00 యెతిరాజులు రు. 1-00 శివరాం, రు. 1-00 తుల్జారాం, రు. 1-00 చలం, రు. 1-00 కే. ఎస్. సాయిబాబా అపులమంద రు. 1-00 ఓ. డి. విజయ ప్రకాష్ నిక్ విలేజ్ రు. 1-00 కె. ఎస్. మదన్, అపులమంద రు. 1-00 ఓ. ఆర్. ఓంప్రకాష్, జీరా రు. 1-00 నాగయ్య రు. 1-00 యాదగిరి, కవాడిగూడ 0-62 టి. వెంటయ్య, తారాఫీసు రు. 0-50 ఎ నారాయణ, చిలుకలగూడ రు. 0-50 కె. యాదగిరి మార్కెటు స్ట్రీటు రు 0-50 మొత్తము రూ. 601-60

(మొత్తము రూపాయలు ఆరువందల ఒకటి మరియు అరవై నయా పైసలు మాత్రమే)

పతిపక్షాల వైఖరికి ముఖ్యమంత్రి విచారం

(ఆంధ్రభూమి విలేఖరి)

కావలి, డిసెంబరు 31

జాతీయ రక్షణలో ప్రతిపక్ష పార్టీలు కనబరుస్తున్న వైఖరికి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి తమ విచారాన్ని వ్యక్తపరిచారు. అన్ని పార్టీలూ కలిసి సమైక్యంగా దేశాన్ని రక్షించటానికి అంగీకరించినప్పటికీ ప్రధాన మంత్రి నెహ్రూను విమర్శించటం తప్ప వారు దేశరక్షణను బలపరచేందుకు వాస్తవంగా ఏమీ చేయడం లేదని వారన్నారు.

పోయిన బుధవారంనాడు వారు కందుకూరులో ఒక బ్రహ్మాండమైన సభలో మాట్లాడుదారు. రాష్ట్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ ఏ.సి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. కందుకూరు పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ మిట్టపల్లి రాధాకృష్ణగుప్త ముఖ్యమంత్రికి సన్మాన పత్రం సమర్పించారు.

మరం దట్ట కబుర్లతో దేశాన్ని రక్షించుకోలేము కాని ప్రతిపక్షాలు మన యుద్ధ ప్రయత్నాల విషయంలో గూడా తమ ప్రతిపక్షపు ధోరణినే సాగించినట్లైతే దేశానికి ఎక్కువ ప్రయోజనకారిగా ఉండేది. ధనవంతులు యుద్ధ ప్రయత్నాలలో ఎక్కువ ఉత్సాహాన్ని కనబరచడంలేదు. చైనావారు దేశంపై దాడి చేసినప్పుడు వారి ధనం కూడా భద్రంగా ఉండజాలదని హెచ్చరిస్తూ రక్షణ నిధికి వారు కూడా శక్తికొలది తోడ్పడాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు మన దేశపు సమైక్యతనూ స్వాతంత్ర్యాన్నీ రక్షించుకొనేందుకు ఆధునిక సైనిక శక్తిని నిర్మించుకోవాలనీ, రక్షణ యత్నాలలో ఏ మరుపాటు ఉండరాదనీ చైనా దండయాత్ర మనకో గుణపాఠం నేర్పిందనీ వారన్నారు. మనం చైనా వారికి లొంగదంకల్ల చైనా వారి ఏకపక్షీయమగు కాల్పుల విరమణ ఒక మోసం, మనలను పిచ్చివాండ్లను చేయటానికి అదిఒక ఎత్తుగడ. భూటాన్, సిక్కింలకు చాల దగ్గరలో వారు చేస్తున్నారనే సైనిక సమీకరణ వార్తలను బట్టి చూస్తే చలికాలం వెళ్లగానే చైనావారు మళ్లీ దాడికి తలపెట్టే అవకాశం కనిపిస్తున్నది. అందువల్ల మన యుద్ధ ప్రయత్నాలను తగ్గించుకోజాలక పోవడమేగాక మనం వాటిని ఎక్కువ స్థాయిలో సాగించవలసి ఉన్నదని వారన్నారు. మొత్తం మన దేశమంతా వేరు వేరు భాగాల క్రింద విడదీయడానికీ వీలులేనిదీ, సమగ్రమైనదీనూ. హిమాలయాలను విడదీసినట్లైతే భారతదేశ స్వరూపమే వికృతమైపోతుంది చెహ్రూ నందేశాన్ని ప్రజలకు అందజేయడమే తమ యీ పర్యటన ఉద్దేశ్యమని వారన్నారు.

కందుకూరు కొండపి జిల్లాకులసభాన ముఖ్యమంత్రికి రు. 22,986ల నిధిని సమర్పించారు. ముఖ్యమంత్రికి వేసిన పూలమాలను శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి వేలంవేయగా రు. 1,116 దొరికాయి. ఈ మొత్తాన్ని రక్షణనిధికి ఇచ్చారు.

కావలిలోకూడా ఈనెల 27నే ఒక బహిరంగసభజరిగింది. దీనికి అధ్యక్షత వహించిన శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆహారధాన్యాలను దిగుమతిచేసికోవడంలో ఖర్చవుతున్న రు. 100 కోట్ల విదేశీమారక ద్రవ్యాన్ని అట్టేపెట్టుకొనేందుకు రైతులు ఎక్కువగా ఉత్పత్తులను పెంచాలని ఈవిధంగా మిగిలే డబ్బును దేశరక్షణకు వినియోగించేలాచేయాలనీ అన్నారు. అధిక అహారోత్పత్తిని సాగించే పథకంకొరకు ఎక్కడెక్కడ వీలున్నదో అక్కడ నల్లా రెండోపంటకొరకు చెరువులలోని కాలువలలోనికి నీరువదలాలని తాము ఉత్తర్వులిచ్చామని వారు తెలియపరచారు. ప్రజలు తమవద్దఉండే బంగారంలోనుండి కొంతభాగాన్ని ఇచ్చేయాలని వారు విజ్ఞప్తిచేశారు.

కావలి కాలువల పథకాన్ని గూర్చి చెపుతూ ప్రభుత్వం మూడో పంచవర్ష ప్రణాళికాకాలంలో ఇదివరకు అమలు జరుగకుండా మిగిలి పోయిన పథకాలను మాత్రమే తీసికుంటున్నదనీ కొత్త పథకాలు పంచవర్ష ప్రణాళికలోని ఐదో సంవత్సరంలో మాత్రం అమలులోకి వస్తాయనీ, కావలి కాలువల పథకంగూడా ఆ విధంగా మిగిలి పోయిన పథకంగా మార్చి బహుశః పంచవర్ష ప్రణాళికలోని చాల్లో సంవత్సరంలోనో ఐదో యేటనో గ్రహింప వచ్చునని శ్రీ సుబ్బారెడ్డి తెలిపారు.

కావలి పంచాయతి అధ్యక్షులు శ్రీ బి. రామచంద్రరెడ్డి మంత్రికి స్వాగత పత్రం సమర్పించి, పంచాయతి పక్షాన జమచేసిన రు. 1,116-ను రక్షణనిధికి ఇచ్చారు.

కావలిప్లాకు రక్షణసంఘం పక్షాన శ్రీ అయ్యపురెడ్డి రు. 25,596- మొత్తాన్ని ముఖ్యమంత్రికి సమర్పించారు. కోమీనగర్క జిల్లాకు పక్షాన శ్రీ గొట్టిపాటి కొండప్ప యాయుడు రు. 10,000-నిధిని సమర్పించారు.

మంత్రిగారికు వేసిన హారాలను శ్రీయుతులు గొట్టిపాటి కొండప్ప నాయుడు దేవిరెడ్డి అనిల్ కుమారరెడ్డి ఒక్కొక్కరు రు 1116- రు వేలంలో కొన్నారు. పండ్లనుకూడా వేలం వేయగా శ్రీయుతులు వి. అయ్యపరెడ్డి ఏ వేంకటసుబ్బయ్య, కేవరి వేంకట రామయ్య, యం, శేషరెడ్డి తలా రు. 10- వంతునను శ్రీ వరదరెడ్డి రు. 15- కున్నూ కొన్నారు. ఈ మొత్తాలు రక్షణ నిధికి చెల్లించారు, శ్రీ ఎం. మాధవరావు కృతజ్ఞత అర్పించారు.

న్యూఢిల్లీ, డిసెంబరు 31

దేశ వ్యాప్తంగా గ్రామీణ బాలంటీర్ దళాన్ని సమీకరించే పథకాన్ని 27 అఖిల భారత బాలంటరీ సంస్థల ప్రతినిధులు నేడిక్కడ ఏకగ్రీవంగా ఆమోదించారు.

గిరిజన విద్యార్థులకు రెండు ఆశ్రమ పాఠశాలల స్థాపన

హైదరాబాదు డిసెంబరు31(ఏ.ఎన్.ఎస్)

ఆంధ

శుక్రవారం నాడు కాంగ్రెస్ పార్లమెంటరీ కార్యవర్గం సమావేశం

రావల్పిండి చర్చలు మీనన్ వివాదంపై పరిశీలన

న్యూఢిల్లీ, డిసెంబర్ 31 (పి.టి.ఐ.)

రావల్పిండిలో పాకిస్తాన్ నాయకులతో తన ప్రతినిధివర్గం జరిపిన చర్చల వివరాలని సర్దార్ స్వరణ్‌సింగ్ నేడు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గానికి విశదపరచారు.

గత వారం భారత పాకిస్తాన్ మధ్య జరిగిన సంభాషణలలో భారత ప్రతినిధి వర్గానికి శ్రీస్వరణ్‌సింగ్ నాయకత్వం వహించిన విషయంపాఠకులకువిదితమే.

కాశ్మీర్ సమస్యపై జరిగిన చర్చలను ఆయన కార్యవర్గానికి సాకల్యంగా తెలియజేసినట్లు తెలుస్తున్నది.

శుక్రవారం నాడు శ్రీ నెహ్రూ అధ్యక్షతన కార్యవర్గం సమావేశమైనప్పుడు ఈవిషయమై లాంఛనంగా చర్చిస్తారు.

కాశ్మీర్‌తోగల తదితర అపరిష్కృత వివాదాలను శాంతియుతంగా స్నేహపూర్వకారణంలో పరిష్కరించుకోవాలని నభ్యులు సూచించారు

శుక్రవారం నాడు సమావేశమైనప్పుడు భారత వౌకాదళం దాన్ని పటిష్టం చేయనలసిన అవశ్యకత ఇండియన్ షిప్పింగ్ పరిశ్రమ ఎదుర్కొనే సమస్యలపై కార్యవర్గం చర్చించగలదని తెలుస్తున్నది.

మాజీ రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ వివాదాన్నితిరిగి రేకెత్తించేప్రసక్తికూడ అసమావేశంలో రానున్నట్లు తెలుస్తున్నది

శ్రీమీనన్, ప్రధాన మంత్రిపై లీఫోర్ ముఖ్యమంత్రి శ్రీ వినోదానంద్ ఝా చేసిన ప్రకటనను కూడా ఈసమావేశంలో చర్చించాలని ఒక సభ్యుడు తీర్మానం నోటీసు అందజేసినట్లు తెలుస్తున్నది.

(ఇటీవల శ్రీఝా బిహారుగవర్నరుగా ప్రసంగిస్తూ శ్రీమీనన్‌ను ప్రతిఘటించినవారు ప్రస్తుతం "తమ తుపాకులను" ప్రధాన మంత్రి నైపు మరలించారని అన్నట్లు రిపోర్టు ప్రచురితమైనది.

హిందూ మహాసభ సమావేశంలో గలభా

"సోషలిజం" అన్న పదంపై తర్జన భర్జన

కలకత్తా, డిసెంబరు 31 (యు.ఎన్.ఐ.)

అఖిల భారత హిందూ మహాసభ రేపు ఉదయం సమావేశమై "హిందూ సోషలిజాని"కి సంబంధించిన తీర్మానాన్ని చర్చిస్తుందని మహాసభ అధ్యక్షుడు శ్రీ వి.జి. దేశపాండే నేటి రాత్రి ఇక్కడ తెలిపారు.

"హిందూ సోషలిజం" తీర్మానంపై అఖిలభారత హిందూ మహాసభ 47వ సమావేశం నేడు చర్చలు కొనసాగిస్తుండగా గలభా జరిగింది,

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ దేశపాండే చర్చలను రేపటికి వాయిదా వేశారు. "సోషలిజం" అనే పదంపై అరుపులు ప్రతి అరుపులు రేకెత్తటం మూలాన చర్చ వాయిదా వేయటం జరిగింది.

ఈ తీర్మానాన్ని "హిందూ సమష్టి వాద్" అని విలవాలని కొన్ని వర్గం వారు, "హిందూసోషలిజం" అనడంలో తప్పేమీ లేనని ఇతరులు వాదించారు. ప్రేక్షకులు కూడా వోటింగ్‌లో పాల్గొనటంచూసి, శ్రీ దేశపాండే ఈ తీర్మానన పరిశీలనకు వాయిదా వేసారు.

18 నుండి 40 ఏళ్ళ మధ్యగల యువకులందరికీ సైనిక శిక్షణ గరపాలని హిందూ మహాసభ నేడు అభ్యర్థించింది.

దేశభక్తుడైన ప్రతిపౌరుడూ ఆయుధాలను ధరించేందుకు అనువుగా భారత ఆయుధాల చట్టాన్ని సవరించాలని ఈ మహాసభ "సైనిక శిక్షణ" అనుబంధపై గైకొన్న తీర్మానంలో కోరింది.

సైనా ఆక్రమించిన భారత భూభాగాన్ని పునః స్వాధీనం చేసుకొనేందుకు భారత ప్రభుత్వం చేస్తున్న యత్నాలకు తమ సంపూర్ణ మద్దతు వుండగలదని ఈమహాసభ మరో తీర్మానంలో పేర్కొన్నది.

ఖమ్మం జిల్లాలో 3,70 వేలు వసూలు

ఖమ్మం డిసెంబర్ 31 (పి ఎన్.ఎస్.)

ఖమ్మంజిల్లాలో జాతీయ రక్షణనిధికి ఇంతవరకు రు. 3,70,000 లు నగదు, 2200 గ్రాముల బంగారం 1500 గ్రాముల వెండి వసూలు అయినది.

మరో రెండు లక్షల రూపాయలు పోగుచేసి జనవరిలో ముఖ్యమంత్రి ఇక్కడికి వచ్చినపుడు ఆయనకు అందజేయనున్నారు.

షేక్ అబ్దుల్లా రహస్య లేఖలో అంశాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 31 (యు. ఎన్. ఐ.)

షేక్ అబ్దుల్లా తమకు వ్రాసిన రహస్య లేఖలో కాశ్మీర్ ప్రధాని సైనా దండయాత్రి భారత పాకిస్తాన్ దేశాలపై తీవ్ర పర్యవసానం వేయగలదని అంటూ తమ ఆందోళన వెలిబుచ్చారని శ్రీ నెహ్రూ నేడు వెల్లడించారు

ఆ లేఖలో షేక్ అబ్దుల్లా ప్రత్యేక సూచన లేమి చేయలేదని అయితే భారత పాకిస్తాన్ దేశాలు సైనా దురాక్రమణ పట్ల కోపధావేశాలు చెందుతున్నాయని పేర్కొన్నారని అన్నారు.

షేక్ అబ్దుల్లాను విడుదల చేస్తారా అని ప్రశ్నించగా కొంత మంది నేలు దొరికినప్పుడల్లా ఆ నలహా ఇస్తున్నారని ప్రభుత్వం కూడా ఆ విషయం మధ్య మధ్య పరిశీలిస్తూనే ఉన్నదని ప్రధాని అన్నారు.

ఇప్పుడు ప్రభుత్వ ఉద్దేశ్యం ఏ విధంగా ఉన్నదని ప్రశ్నించగా ఈ విధంగా ఈ విషయాన్ని నేను చెప్పదలచుకో లేదు అని ప్రధాని అన్నారు.

వీరేశలింగం స్మారక ఉత్సవాలు

జనవరి 7 న గవర్నర్‌చే ప్రారంభోత్సవం

హైదరాబాదు డిసెంబర్ 31 (ఎ.ఎన్.ఎస్.) గవర్నర్ శ్రీనగేష్ జనవరి 7 న రవీంద్రభారతి జాతీయ థియేటర్‌లో కందుకూరి వీరేశలింగం స్మారక ఉత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తారు.

ఆంధ్రప్రదేశ్ ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి.చంద్రారెడ్డి అధ్యక్షత వహిస్తారు.

ముఖ్యమంత్రి అధ్యక్షతన ప్రభుత్వం ఏర్పాటు చేసిన వీరేశలింగం స్మారక సంఘం వారు ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.

వీరేశలింగం జీవిత రచనలపై తెలుగు, ఇంగ్లీషులలో రెండు సావనీర్‌లను ఈ సందర్భంలో ఆవిష్కరిస్తారు. వీరేశలింగం వ్రాసిన "అభిజ్ఞాన శాకుంతలం" నుండి కొన్ని దృశ్యాలకు బోర్డులపై వుంచుతారు,

ఫ్రీఎక్స్‌పెన్సెస్ బ్లాకులస్థాయిలో పౌర రక్షణ సంఘాల ఏర్పాటు

రాష్ట్రంలో రక్షణ సన్నాహాలను తీవ్రతరం చేయటానికి ప్రభుత్వం నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబర్ 31

ఆంధ్రప్రదేశ్ అంతటా రక్షణ సన్నాహాలను ఉధృతం చేయటానికి గాను ఫ్రీ ఎక్సపెన్సెస్ బ్లాకుల స్థాయిలో కూడా పౌర రక్షణసంఘాలను ఏర్పాటుచేసేందుకు ప్రభుత్వంనిర్ణయించుకుంది.

15 నుండి 20 మంది సభ్యులతో కూడుకున్న ఈ సంఘాలకు ఫ్రీ ఎక్స్‌పెన్సెస్ బ్లాకులలో ఏర్పాటు చేయవలసిందిగా కలెక్టర్లకు ఆ దేశాలిచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వం పైనిషయాన్ని నేడు జారీచేసిన ఒకపత్రికా ప్రకటనలో పేర్కొన్నది.

ఆయా ప్రాంతాల్లోని ప్రముఖ పౌరులతో సైనిక తహసీల్దారు అధ్యక్షతన ఈ సంఘాలు ఏర్పాటవుతుంది.

జిల్లా పరిషత్తు అధ్యక్షునితో సంప్రదించి, ఆయా కలెక్టర్లు ఈ సంఘాల ఏర్పాటుకు తుది స్వరూపమిస్తారు.

ఇద్దరు కిమ్యూనిస్టుల అరెస్టు

కలకత్తా, డిసెంబరు 31 యు. ఎన్. ఐ.

కాంచ్రపారా మునిసిపల్ కమిషనర్ శ్రీ అమూల్య ఉకీల్, కలకత్తా కళాశాలలోని అధ్యాపకుడు శ్రీ ముడాల్ చక్రవర్తిని, భారత రక్షణ చట్టంక్రింద, నిన్న 24 పరగణాలజిల్లా కాంచ్రపారాలో పోలీసులు అరెస్టు చేశారు.

త్వరితంగా ఉత్తరాల పంపిణీకి తగుచర్యలు

పోస్టుమాస్టర్ జనరల్ వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు డిసెంబరు 31

పనిచక్కగా వుండటం మూలాన హైదరాబాదు ఆర్ ఎమ్. ఎస్. (రత్నమేల్ సర్వీస్) ఆఫీసులో రాత్రి షిఫ్టు మరొకటి త్వరలో ప్రారంభించనున్నారు,

ఆంధ్రసర్కిల్ పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ యం. వి. సారంగపాణి ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఉభయ నగరాలలో పోస్టల్ మేల్ ను త్వరితంగా పంచటానికి డిపార్టుమెంట్ వివిధ చర్యలు గైకొంటున్నారన్నారు.

డిపార్టుమెంటు ఎదుర్కొంటున్న ఇబ్బందులలో మొదటిది. ఇళ్ళకు సరియైన నెంబర్లు లేకపోవటం, రెండవది, కొన్ని వీధులకు పేర్లుకూడా కొడవడటం. ఈవిషయమై కార్పొరేషన్‌కు తెలిపారు

తమకు ఉత్తరాలుదాసేవారికి అడ్రసుతోసహా పోస్టల్ జోన్ నెంబరుకూడా కవరుపై వ్రాయవలసి దని ప్రజలు కోరాలని ఆయన విజ్ఞప్తిచేశారు ఈ ఈ పరిస్థితివల్ల చాలావరకు ఉత్తరాల పంపిణీలో జాగు తగ్గుతుందని ఆయన అన్నారు.

వచ్చే మార్చి ఆఖరుకు ఆంధ్ర ప్రాంతంలో మరో 30 టెలిగ్రాఫ్ ఆఫీసులు

పోస్టుమాస్టర్ జనరల్ వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైద్రాబాదు, డిసెంబర్ 31

ఈ ఆర్థిక సంవత్సరం ఆంధ్ర సర్కిల్‌లో 22 టెలిగ్రాఫ్ కార్యాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వచ్చే మార్చి ఆఖరులోగా అదనంగా మరో 30 తంతి కార్యాలయాలను కొత్తగాతెరచే ప్రతిపాదన ఉందని ప్రస్తుతం ఈ సర్కిల్‌లో 700 పెద్ద తంతి, తపాలా కార్యాలయాలు ఉన్నాయని ఆంధ్ర ప్రాంత పోస్టుమాస్టర్ జనరల్ నేడు తెలిపారు.

అదోని, కడపలలో డిపార్టుమెంటల్ టెలిగ్రాఫ్ ఆఫీసును తెరవడానికి నిర్ణయించామని సమాచారాలను త్వరితంగా అందచేసేందుకు వీలుగా నగరంలో హైదరాబాదులోని, ఆఫీసును, డిపార్టుమెంటల్ ఆఫీసుగా మార్చి, దానిలో టెలిప్రింటర్ సర్వీసును ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు.

వరంగల్, నిజామాబాదు, గుంతకల్, విజయనగరంలలో కూడా టెలిప్రింటర్ సర్వీసును ప్రవేశ పెట్టడం జరుగుతుందని పోస్టుమాస్టర్ జనరల్ అన్నారు.

టెలిగ్రాఫ్ రాగితీగెల దొంగతనం తంతి తపాలాశాఖకు ఒకతీవ్రసమస్యగా పరిణమించిందని, కొన్ని ముఖ్యకేంద్రాలలోని యిటువంటి దొంగతనాలవల్ల రాష్ట్రంలోని టెలిగ్రాఫ్ సర్వీసులకు అవరోధాలు కలుగుతున్నాయని,ఆంధ్ర సర్కిల్ పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ యం. వి. సారంగపాణి నేడు పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

మద్రాసు కలకత్తాలమధ్య ప్రధాన ట్రంక్ లైన్లలో, విజయవాడ, రాజమండ్రి, విశాఖపట్టణంలలో సర్వసాధారణంగా ఈ రాగి తీగెల దొంగతనాలు జరుగుతున్నాయని అన్నారు,

ఈ విషయమై తాము పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌తో చర్చించామనీ, సాధ్యమైనంతవరకూ ఈ రాగి తీగెలను దొంగలిస్తున్న వ్యక్తులను పోలీసులు కూడా ఒక కంట కనిపెట్టి ఉండాలన్న విషయాన్ని ఆయన అంగీకరించారని, శ్రీ సారంగపాణి తెలిపారు.

ట్రంక్ రూట్లలో ఈ రాగితీగెలను దొంగతనం చేయడానికి ఒక ముఠావని చేస్తున్నట్లు తాము భావిస్తున్నామని. కొంత కాలం క్రిందట రాజమండ్రి సమీపంలో యిట్టి దొంగతనం జరిగినట్లు సమాచారం అందినవెంటనే, టెలిగ్రాఫ్ సిబ్బంది హుటాహుటిగా ఆ స్థలానికి లారీలో, వెళ్ళగా రాగితీగెలతో ఒక చిన్న మోటారు కారు అపరిచేశాన్నించి పోవటం వారు కనిపెట్టారని వారానికి కనీసం రెండు దొంగతనపు కేసులను గురించిన రిపోర్టులు వస్తున్నవని. ఈ ముఠా ఆచూకీని తీస్తేనే తప్ప ఈ దొంగతనాలను నివారించడం కష్టమని ఆయన అన్నారు.

ఈ దొంగతనాలను అరికట్టడంలో అధికారులతో ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

టెలిప్రింటర్ ద్వారా తంతి వార్తలను పంపేందుకై. సాధ్యమైనన్ని వి. యఫ్. టి. సిస్టమ్స్‌ను ఏర్పాటు చేయడానికి తంతి తపాలాశాఖ ఆతురతపడుతున్నదని, ఈపద్ధతివల్ల చౌకగాను, సౌకర్యంగాను వార్తలను పంపడానికి వీలుంటుందని, యుద్ధ సమయాలలోకూడా ఈ పద్ధతినే ఎక్కువగా ఉపయోగిస్తారని ఆయన అన్నారు.

నగరంలో పోటీ ముస్లిం లీగ్ శాఖ స్థాపనకు ప్రయత్నం

హైద్రాబాద్, డిసెంబరు 31(పి.టి.ఐ) తమ కులాన్ని సక్రమ పథంలో నడిపించే శక్తిగల కొత్త నాయకత్వాన్ని భారతీయ ముస్లింలు రూపొందించుకోవలసివుందని నూతనంగా ఏర్పాటైన అఖిల భారత ముస్లింలీగ్ కన్వీనర్ మహమ్మద్ రజా ఖాన్ నేడు ఇక్కడవిలేఖరులకుచెప్పారు

ముస్లింలీగ్ అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్‌తో శ్రీ రజాఖాన్ విభేదించుకొని అఖిల భారత ముస్లింలీగ్‌ను ఏర్పాటు చేశారు.

ఈ కొత్త సంస్థను ఆంధ్ర ప్రదేశ్ శాఖకు ఏర్పాటు చేయటానికి ఆయన హైదరాబాదు వచ్చారు.

మద్రాసు, మైసూరులలో అఖిల భారత ముస్లింలీగ్ రాష్ట్ర శాఖలు ఏర్పాటు అయినవనీ, ఇతర రాష్ట్రాలలోనూ త్వరలో ఏర్పాటు కాగలవనీ ఆయన అన్నారు.

ముస్లింల సాంఘిక, ఆర్థిక, విద్యా సాంస్కృతిక పురోభివృద్ధికై అఖిల భారత ముస్లిం లీగ్ ప్రధానంగా కృషి చేస్తుందని శ్రీ రజాఖాన్ అన్నారు.

రాష్ట్ర శాసన సభలగాని పార్లమెంటులో గాని తనకు శాసై ఈకొత్త సంస్థ ఎన్నికలలో పోటీచేయదని ఆయన అన్నారు.

ముస్లింలు తమకు నచ్చిన తమను స్వీకరించే నేషనల్ రాజకీయపార్టీలో సైనా చేరవచ్చని తాము భావిస్తున్నట్టు శ్రీరజాఖాన్ చెప్పారు.

నూతన సంవత్సర అభినందనలు



"చంద్రిక" సబ్బును గురించి ప్రముఖుల అభిప్రాయాలు

[ఆయుర్వేద పద్ధతిలో తయారుచేయబడిన టాయిలెట్] 1939 నుంచి 1963 వరకు

ఆర్. శంకర్
కేరళ ముఖ్యమంత్రి — ట్రివెండ్రమ్ 15-12-1962.

చర్మరోగాలను నిర్మూలించుకోవడానికి "చంద్రిక" ఆయుర్వేద సబ్బు ఉత్తమ పాదనమని పట్టిస్థితిలో చేయగలస్థితిలో నేనున్నందుకు సంతోషిస్తున్నాను. ఇందులో ఉపయోగించిన నూనె, తదితర సౌందర్య పోషక పదార్థాలు అసమానమైనవి. శ్రీ సి. ఆర్. కేశవన్ వైద్యార్ పరిశోధన ఫలితంగా తయారైన ఈ హ్రిదక్టు మహత్తరమైన టాయిలెట్ సోప్ అనడమేగాక, ఆరోగ్యప్రదమైనది, ఈ సబ్బు ప్రాదరణం విరివిగా పొందగలదని నమ్ముతున్నాను.

(సం) ఆర్. శంకర్
కేరళ ముఖ్యమంత్రి

పి. గోవిందమీనన్
ముఖ్యమంత్రి, తిరువాన్కూర్ కొచ్చిన్ రాష్ట్రం — ట్రివెండ్రమ్ 5-2-1956

కొన్ని రోజుల నుంచి "చంద్రిక మెడికేటెడ్ సబ్బును" నేను ఉపయోగిస్తున్నాను. అది నాకు పూర్తి సంతృప్తిని కలుగజేసింది. ఇది చర్మానికి ఒక టానిక్ వంటిది.

(సం) పి. గోవిందమీనన్

డా॥ హెచ్, ఎన్, కామత్
ఎమ్.బి,బి.ఎస్. అసిస్టెంట్ సర్జన్ గవర్నమెంట్ హాస్పటల్ ఇరింజాలకుడ, 20-8-1944

మేం ఎస్.వి, ప్రాడక్ట్స్ వారి "చంద్రిక మెడిసినల్ సోపు"ను నేను ఉపయోగించాను. స్కాబిస్, టినియా, వెర్సికలర్ వంటి చర్మవ్యాధులకు చక్కగా పనిచేస్తుందని తెల్పుకున్నాను. అందరూ నమ్మకంగా దీనిని వాడవచ్చును. నా దగ్గరకువచ్చే రోగులకు, మిత్రులకు దీనినే సిఫార్సు చేస్తున్నాను.

(సం) హెచ్.ఎన్. కామత్

పరంబిలోనప్పన్ బి. ఏ. బి. ఎల్,
గ్రామీణ సముద్ధరణ శాఖ మంత్రి — ఎర్నాకుళం 20-10-1945

శ్రీ సి. ఆర్. కేశవన్ వైద్యార్ తయారు చేసిన "చంద్రిక మెడిసినల్ సోపు" నేను ఉపయోగించాను. చర్మ వ్యాధులకు సమ్మకంగా పనిచేస్తుందని అందరికీ సిఫార్సు చేస్తున్నాను. అంతేగాక, అది సమృద్ధిగా నురుగు నిచ్చే టాయిలెట్ సోప్. (సం)

కె. సి. మానవిక్రమరాజా, డి.సి,
కాలికట్ జాయింట్ రిజిస్ట్రార్ తిరువంచిర కోయిలాకం కాలికట్-3. 17-6-1958

ఎస్. వి. ప్రాడక్ట్స్, ఇరింజాలకుడకు చెందిన శ్రీ సి. ఆర్ కేశవన్ వైద్యార్ తయారు చేసిన "చంద్రిక" మెడిసినల్ సోపు యోగ్యకరమైనదని చెప్పడానికి సంతోషంగా ఉన్నది. చర్మ రోగాలకు రామబాణంలా పనిచేస్తుందని అనుభవం మీద తెలిసింది. ఎస్. వి. ప్రాడక్ట్స్ వారి ఇతర వస్తువులు కూడా ఇటువంటివే.

(సం) జామోరిన్ రాజా

కె. టి. అచ్యుతన్
కేరళ రాష్ట్ర కార్మిక మంత్రి — ఇరింజాలకుడ, 6-4-1961

30 సంవత్సరాల క్రితం ఎస్. వి. ప్రాడక్ట్స్ (శ్రీ సి. ఆర్ కేశవన్ వైద్యార్ వారి సిద్ధ వైద్యశాల) "చంద్రిక సోపు" ప్రారంభోత్సవానికి ఆహ్వానాన్ని నేను జారీ చేశానని నాకు గుర్తు, తొలుదొలత ఈ సంస్థ అనేక సాధక బాధకాలకు గురైనా. ఇప్పుడు కేరళలో శ్రీ కేశవన్ వైద్యార్‌ను గాని, "చంద్రిక" సబ్బులనుగాని తెలియని వారెవ్వరూ లేరు. తన శాంతి పుంజాంను "చంద్రిక" దేశం వెలుపల కూడా ప్రసారింప జేస్తున్నప్పుడు, ఆ సబ్బు నిర్మాణంలో ఉండగా చూసే అవకాశం కలిగినందుకు ఆనందంగా ఉంది. నా అభినందనలు.

(సం)

కె.ఎమ్. సేతి సాహెబ్,
అసెంబ్లీ స్పీకర్ కేరళరాష్ట్రం — ఎర్నాకుళం 10-11-1961

మీరు నాకు బహుకరించిన "చంద్రిక" సబ్బును వాడాను. మీకు స్వయంగా చెప్పినట్లు, ఈ"చంద్రిక" సబ్బును క్రమం తప్పకుండా బహుకాలం నుంచి వాడుతున్నాను. నా అనుభవాన్ని పురస్కరించుకుని, ఈ సబ్బు చర్మ పరిశుభ్రతకు, చర్మరోగ నివారణకు సమ్మకంగా పనిచేస్తుందని చెప్పగలను. కేరళలోనేగాక ఇతర చోట్ల కూడా మీసబ్బు ప్రజాదరణ పొందగలదని విశ్వసిస్తున్నాను. (సం)

కె పి. మాధవన్ నాయర్
జనరల్ సెక్రటరి ఎ.ఐ.సి.సి. — ఎర్నాకుళం 27-1-1957

"చంద్రిక" మెడికేటెడ్ సోప్‌ను నేను ఉపయోగించాను, అది మెడికేటెడ్ సోపేగాకుండా నిత్యవాడకానికి కూడా తగినది. అది చర్మమును శుభ్రంగా ఉంచడమే గాకుండా చర్మవ్యాధులను నిర్మూలిస్తుంది. మీసంస్థ అభివృద్ధి చెందాలని ఆశాంక్షిస్తున్నాను.

(సం) కె.పి. మాధవన్ నాయర్

కె ఇ. వేలాయుధన్
పబ్లిక్ వర్క్స్ శాఖా మంత్రి — ట్రివెండ్రమ్ 5-2-1956

శ్రీసి.ఆర్. కేశవన్ వైద్యార్, నా పురాతన మిత్రులు. ప్రజలలో పేరు సంపాదించిన వారిలో ఒకరు. నేను కొన్నిరోజుల నుంచి ఉపయోగిస్తున్న వీరి "చంద్రిక" సబ్బు వివిధ రకాల చర్మవ్యాధుల నిర్మూలనకు సాటిలేనిది. దానిని టాయిలెట్ సబ్బుగా కూడా ఉపయోగించవచ్చు. వారి కృషిలో విజయం పొందగలరని ఆశిస్తున్నాను.

ఎస్. వి. ప్రాడక్ట్స్

ఫోన్: 18, హెచ్. ఓ. ఇరింజాలకుడ (కేరళ) — పి. బి. నెం. 18, — తంతి: "చంద్రిక" — ఫోన్: 73206

బ్రాంచ్: 32, ఎమ్. ఎఫ్. నోరోన్‌హా రోడ్ రసెల్ మార్కెట్ ఎదుట, బెంగుళూరు-1.

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనంలో మా 702, 703 నెంబరు స్టాల్సుకు విచ్చేయండి. ఒకేసారి 2 సబ్బులను కొనేవారికి, ఒక బ్లాక్ కాలెండరు లేక ఒక సోపుబాక్సు, ఒకేసారి 3 సబ్బులను కొనేవారికి ఒక సోప్ బాక్సు ఒక బ్లాకు క్యాలెండరు ఉచితంగా ఇవ్వబడును.

నూతన సంవత్సర అభినందనలు

వ్యాపార సరళి

కొత్తూరు సీతయ్య గుప్త
ఫోన్ : 4255
100 కి లోగా 9ములు తూకం
సోమవారం 31-12-1962

సన్నబియ్యం కొ:	48-00	55-00
సన్నబియ్యం పా:	59-00	75-00
ముతక బి:	45-00	47-00
అక్కుళ్ళు కొ:	46-00	47-00
అక్కుళ్ళు పా:	54-00	58-00
19 నెం బి:	46-50	
గోల్డు	—	
24 నెం బి:	65-00	
యం ఇ. కె.	62-00	
కుసుమ బి.	49-00	
" "	58-00	59-00
ఢిల్లీ లోగాలు	62-00	—
కె 12 బి:	58-00	—
తెల్ల తొన్నలు	55-00	60-00
చట్టి " కొ:	32-00	40-00
పచ్చ "	32-00	36-00
పసుపు	150-00	161-00
పెద్ద కందులు	45-50	49-65
ఎర్ర కందులు	43-50	—
పెసలు	45-00	49-50
మినుములు	65-00	69-00
పెసగలు	50-00	52-00
ఉలవలు	34-00	35-00
తెల్లం	47-00	56-00
మిర్చి	200-00	275-00
చింతపండు	70-00	110-00
ఉల్లిగడ్డ	25-00	30-50
గోధుమలు	60-00	75-00
కుసుమలు	56-00	63-00
నువ్వులు	95-00	115-00
యిలాతి పలుకు	65-00	88-00
పెద్ద యిలాతి	85-00	90-00
ఆముదాలు	55-00	59-00
పత్తి గింజలు	37-00	38-00
నూనె	16-00	16-12
పెద్ద కందిపప్పు	72-00	75-00
చిన్న కందిపప్పు	64-00	70-00
మినుప పప్పు	83-00	88-00
పెసర పప్పు	64-00	67-00
పెసగ పప్పు	51-00	60-00
పిరి పెసగ పప్పు	72-00	79-00
అంకపప్పు	46-00	48-00
ధనియాలు	40-00	50-00
యిలాచికాయ		

దెబ్బడి భూమయ్య, నారాయణ
వెండి బంగారం నగల వర్తకులు
సిరిసిల్ల
ఫోన్ 5260

తెలుపు బంగారం	103-50
కిసాన్ మార్కు కిళ్లలు	106-75
వెండి కిలో	208-00
రూపాయలు	2-12
పవరన్	85-00

బొంబాయి మార్కెట్

బొంబాయి. డిసెంబరు 31

బులియన్ వెండి రెడి	209-80
వాయిదా	209-50
బంగారం రెడి	121-75
వాయిదా	—
పవరన్	81-50

నూనె గింజలు రెడి

వేరుసెనగ పెద్ది	39-37
నిజాం	39-50
కోరమాండల్ రెడి	41-00

నూనె గింజలు [వాయిదా]

అవిశె పెద్దవి)	37-75
" చిన్నవి	36-50
ఆముదాలు (మద్రాసు)	32-37
" పెద్దవి	31-37
వేరుసెనగ నూనె	16-45
కొబ్బరి నూనె	29-75
అవిశె "	16-40
ఆముదం (మొదటి రకం)	14-45
" (రెండవ రకం)	14-25
పుదీన	125-00
పాదరసం	2450-00
కర్పూరం	18-00
లవంగాలు	330-00
మిరియాలు	144-00

కటాంగా లోసమితి "రక్షణచర్యలు" విజయవంతంగా పరిసమాప్తి

తమ లక్ష్యాలు సాధించినట్టు ఉథాంట్ ప్రకటన

న్యూయార్క్ డిసెంబర్ 31

కటాంగాలో "రక్షణ చర్య" యావత్తూ సరిసమాప్తమైందని తన లక్ష్యాలను సాధించ గలిగానని ఐక్యరాజ్యసమితి నిన్నటి దినం ప్రకటించినది.

కటాంగా రాజధాని ఎలిజబెత్‌విల్ చుట్టూ 20 కిలో మీటర్ల మేర ప్రస్తుతం సమితి అధీనంలో ఉన్నదని సమితి ప్రతినిధి ఒకరు తెలియ చేసారు

సమితి సెక్రటరీ జనరల్ ఉథాంట్ సేనానాయకులకు ఒక సందేశాన్ని పంపుతూ కటాంగా రక్షణ నిమిత్తం తిరిగి బలప్రయోగానికి పూనుకోవలసి రావడం అత్యంత విచారకరమైన విషయమని పేర్కొన్నారు. సమితి తనంత తానుగా కోరి ఈ చర్యకు పూనుకోలేదని, సమితి పరిస్థితుల ఒత్తిడి కారణంగా ఈ చర్యకు పూనుకోవలసి వచ్చిందని ఉథాంట్ తన సందేశంలో వివరించారు

అన్నియత్నాలు విఫలమైన తరువాతనే బ్యాంకాక్ కు తొలగించ వలసిందిగా ఉత్తరువులివ్వడం జరిగిందని ఉథాంట్ అన్నారు.

స్వల్పమైన జననష్టంతో రక్షణ చర్యను విజయవంతంగా పరిసమాప్తం చేసినందుకు ఆయన సేనా నాయకులను అభినందించారు.

కాంగో చర్యలకు ప్రధానాధికారిగా ఉన్న రాబర్ గార్డినర్ కు ఉథాంట్ పై సందేశాన్ని పంపారు.

కటాంగాలో యుద్ధ చర్యలు సమాప్తమైనట్టు ఐక్యరాజ్యసమితి గత రాత్రి ప్రకటించింది. రాజధానీ నగరమైన ఎలిజబెత్‌విల్ కు చుట్టూ 12 మైళ్ళ ప్రాంతం సమితి దళాల ఆధీనంలో ఉన్నదనీ, రాకపోకలకు తిరిగి మామూలు పరిస్థితి ఏర్పడిందని కూడా సమితి ప్రకటన పేర్కొనింది

సమితి దళాలు ఎలిజబెత్‌విల్ రైల్వే స్టేషన్, రేడియో ట్రాన్సిమిటర్లను స్వాధీన పరచుకొని, స్థానిక పోలీసుల సహకారంతో నగర పరిపాలనను నిర్వహిస్తున్నట్టు సమితి ప్రతినిధి వివరించారు.

దక్షిణ రొడీషియాకు ఏలాయనం చిత్తగించిన కటాంగా అధ్యక్షుడు మోయిసే షోంబే స్వస్థలానికి తిరిగి రాదలచిన పక్షంలో అతని రక్షణకు సమితి హామీ యిస్తుందని కూడా ఆ ప్రతినిధి చెప్పారు.

కటాంగా సైనికుల ఫిరంగి కాల్పులకు ధ్వంసమైన నీటి సరఫరా, విద్యుచ్ఛక్తి సరఫరా సౌకర్యాలను పునరుద్ధరించడానికి సమితి దళాలు యిప్పుడు కృషి చేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.

గత వారంలో సమితి దళాలకు చెందిన నలుగురు సైనికులు మరణించారనీ, 24 మంది గాయపడ్డారనీ ఆ ప్రతినిధి తెలిపారు

యుద్ధ చర్యలను విజయవంతంగా కొనసాగించినందుకు కాంగోలోని సమితి దళాల ప్రధానాధికారి రాబర్ట్ గార్డినర్ కు ఉథాంట్ అభినందనలు తెలియ చేశారు

ఎలిజబెత్‌విల్ పై సమితి దళాలు బాంబులు వేసాయన్న వార్తలను ఆ ప్రతినిధి ఖండించారు. "సమితి దళాల వద్ద అసలు బాంబులు లేనేలేవు ఫైటర్ విమానాలు నగరంపై ఎన్నడూ దాడి చేయలేదు కూడా" అని వివరించారు

పోస్టల్ సౌకర్యాలపునరుద్ధరణకు రెడ్ క్రాస్ అధికారులు యితర సాంకేతిక సిబ్బంది కృషి సాగిస్తున్నారు.

షోంబేరక్షణకు సమితి హామీ

లండన్ డిసెంబరు 31 రాయిటర్ ప్రస్తుతంసాలిస్‌బరీలోఉటున్నకటాంగా అధ్యక్షుడు షోంబే కటాంగాకు తిరిగి వచ్చేసమయంలో అతనిప్రాణరక్షణకు సమితి హామీ యిచ్చినట్టు బ్రిటిష్ విదేశాంగ శాఖ కార్యాలయం ఇక్కడ ప్రకటించింది.

సమితి ఈహామీని సమితిలో బ్రిటన్ శాశ్వత రాయబారి పర్ పాట్రిక్ కు అందజేసినట్టు ఆప్రకటన పేర్కొన్నది.

వైమానిక సిబ్బంది ఉప ప్రధానాధికారిగా శ్రీనందా నియామకం

న్యూఢిల్లీ. డిసెంబరు 31 (యు.ఎన్.ఐ) వైమానిక సిబ్బంది. ఉప ప్రధానాధికారి అను పేరిట కొత్త పదవి సృష్టించారు.

ఈ పదవికి ఎర్ వైస్ మార్షల్ డి. ఎ.ఆర్. నందాను నియామకం చేశారు.

ప్రస్తుతం ఎర్ ఆఫీసర్ (పరిపాలనకు) ఇన్‌ఛార్జిగా వుంటున్న ఏర్ వైస్ మార్షల్ హరిజస్ సింగ్ శ్రీ నందా పదవిని అధిష్ఠిస్తారు.

నేఫా పరాజయాలపై ప్రధాని వివరణ

(1వ పేజీ తరువాయి)

అంగీకరించే పక్షంలో పోరాటవిరమణకు స్థిరత్వం చేకూరడానికి అవకాశమేర్పడ గలదు "

ప్రశ్న: సెప్టెంబరు 8 కి పూర్వపు పరిస్థితి పునరుద్ధరణ ప్రతిపాదనను చైనా ఏకగా త్రోసి వేసిందికదా? ఇప్పుడు ఇంకా చర్యలకు అవకాశ ముందని మీరు భావిస్తున్నారా?

సమాధానం:- కొలంబో ప్రతిపాదనలను గురించి చర్చించే ప్రమాదంలో పడుతున్నాం అవకాశ ముందోలేదో నేనిప్పుడు చెప్పలేను అయితే పెద్దగా ఆశలు పెట్టుకోకుండా నేనివిషయాన్ని గురించి ఆలోచిస్తున్నాను.

ప్రశ్న:-ప్రస్తుతం ఇండియా చైనాల మధ్య ఏమైనా మాటా మచ్చటా సాగుతున్నదా?

సమాధానం:-ప్రస్తుతం ఏ చర్చలూ సాగటంలేదు. చర్చలు అంటే లేఖల ద్వారా పరస్పర అభిప్రాయ ప్రకటనలే అర్థంలోనే అంటున్నాను మరోప్రశ్నకు సమాధానం చెబుతూ సెప్టెంబర్ 8 నాటికి పూర్వపు స్థావరాలకు సేనల ఉపసంహరణ జరుగాలని చేసిన సూచన కొన్ని సూత్రాల ఆధారంగా చేసిన దనికూడా ప్రధాని తెలిపారు. అంటే 62 సం 8 సెప్టెంబరు తరువాత జరిగిన దురాక్రమణను ఉపసంహరించు కోవాలని అభిప్రాయం అని శ్రీ నెహ్రూ వివరించారు.

మరోసారి చర్చలు జరుపడానికి ఢిల్లీకి రావడానికి తనసంసిద్ధతను తెలియ జేస్తూ చౌఎన్-లై చేసిన ప్రకటనను గురించి వ్యాఖ్యానిస్తూ చౌ-ఎన్-లై ఇదివరకే తన లేఖలో ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారని చర్చించడానికి ముందు ప్రాతిపది ఒకటి ఉండాలని నేను చెబుతూ వచ్చానని శ్రీ నెహ్రూఅన్నారు.

కింగ్స్లీమార్టిన్‌తో ఇంటర్వ్యూ ప్రస్తావన

ప్రధానితో ఇటీవల కింగ్ స్లేమార్టిన్ జరిపిన ఇంటర్వ్యూలో భారత ప్రతిపాదనలకు పెద్దగా భేదం లేదనే నెహ్రూ భావిస్తున్నట్టు ధ్వనించిందన్న ఆయన వ్యాసాన్ని గూర్చి ఒక విలేకరి ప్రస్తావించగా ఆయన అలా అనుకొన్నారేమో కాని, ఆయన అనుకొన్నది సరికాదని, అసలు తానన్న దేమిటంటే నేఫాలో రెండు ప్రతిపాదనలలో అంతగా భేదం లేదని, అయితే లడఖ్‌లో మాత్రం చాలా భేదం ఉందని, అంతేకాని అసలేభేదం లేదని నేనన్నలేదు అన్నారు శ్రీ నెహ్రూ.

నేఫా పరాజయాల కారణాలు

నేఫాలో కలిగిన పరాజయాలకు కారణాలు సైనికమైనవా లేక రాజకీయ మైనవా అని ప్రశ్నించగా శ్రీ నెహ్రూ వివరంగా సమాధానం చెబుతూ ఇలా అన్నారు:

"చైనీయులు టిబెట్టులో ఉన్న తమ స్థావరాలనుండి సేనలను తరలించడం వల్ల ఈపరిస్థితి ఏర్పడింది చైనీస్ సేనలు మొదట వందల సంఖ్యలో వచ్చాయి ఆ తరువాత సంఖ్య చాలా పెరిగి పోయింది. అప్పటికే మక్ మహాన్ శ్రేణి పొడుగునా పర్వత ప్రాంతంలో మన చౌకీలు కొన్ని ఉన్నాయి. అప్పుడు ఈ చౌకీలకు అదనపు బలాలను తరలించాలని నిర్ణయించడమైనది. ఆ పని ఏమంత సులభసాధ్యమైనదికాదు. విమానాలద్వారా అదనపుబలాలను సాధన సామగ్రిని చేరవేయవలసి వచ్చింది

ఈ లోగా చైనీస్ భారీఎత్తున తమ సేనలను తరలించారు. సేనల తరలింపు వారికి సులభంకూడా అయింది. రెండు రోజుల నోటీసుతో టిబెట్టులోని స్థానాలనుండి ట్రక్కులు, ఇంకా ఇతర రవాణా సాధనాలద్వారా సేనలను తరలించ వచ్చు. వాళ్ళకాసావకాశం ఉంది.

చైనీయులకు కమ్యూనికేషన్ సౌకర్యాలుకూడా ఉన్నాయి కాని మన కన్నా ఇబ్బందులే వచ్చిపడ్డాయి. కమ్యూనికేషన్లు కష్టం. రవాణా సూత్రాలు లేవు అక్టోబరు 20 న చైనీయులు భారీ యెత్తున దాడిచేయడానికి ముందున్న పరిస్థితి.

భారీయెత్తున దాడిచేయడం మావో సీటుంగ్ విధానం. అట్లా ఆయన ఒక పుస్తకంలో వ్రాశారుకూడా. అదే విధానాన్ని అనుసరించి వారు దాడిచేశారు.

అందులో రాజకీయాంగమేదైనా ఉన్నదని నేను భావించటం లేదు.

కామన్వెల్త్ ప్రధాన మంత్రుల సమావేశం నిమిత్తమై నేను లండన్‌లో ఉన్నప్పుడు చైనీయులు ఇంకా ముందుకు చొచ్చుకొని వచ్చినట్టు తెలిసింది. సరిహద్దులలో మనదళాలను ఆయత్తం చేయవలసిందిగా ఉత్తరువులీయడం జరిగింది

అక్టోబరు మాసం మధ్య నేను ఇక్కడికి తిరిగి వచ్చిన తరువాత కూడా పరిహద్దులలో బలాల సమీకరణ సాగుతూనే ఉన్నది. అక్టోబరు 20న చైనీయులు భారీ ఎత్తున దాడి చేశారు పరాజయాలు సంభవించడానికి రెండు మూడు ఇతర కారణాలు కూడా ఉన్నాయి,

మైదాన ప్రాంతంనుండి చాలా ఎత్తైన పర్వత ప్రాంతాలకు బలాలను తరలించడం చాలా కష్టసాధ్యమైనదిగావడం పెద్దకారణం ఆప్రాంతం వాతావరణానికి అలవాటు పడవలసి ఉంటుంది అందుకు కొంత సమయం పడుతుంది. కాని మన సైనికులకు వాతావరణానికి అలవాటు పడటానికి సమయమే చిక్కలేదు. ఇక చైనీస్ టిబెట్టులో కొంత కాలం ఉండటంవల్ల వాతావరణానికి అలవాటు పడిపోయారు మన సైనికులను విపరీతంగా తలనొప్పి, నిద్ర లేక పోవడంవల్ల వారి సైపుణ్యం దెబ్బ తిన్నది మన సైనికులకు పరభాషలు తెలియడం కూడా కష్టమే అయింది.

మన సైనికులు వెన్నిచ్చి మన భూభాగాన్ని చైనీయుల దురాక్రమణకు వదలడానికి ఇష్టపడలేదు. యుద్ధ తంత్రాన్ని బట్టి ఉపసంహరించుకోవలసి వచ్చింది. వాలాంగ్ అంత ఎత్తుమీద లేదు కాబట్టి అక్కడ మన సేనలు బాగా పోరాడాయి "

"అక్రమ ఒత్తిడి"

కాశ్మీర్ విషయంలో బ్రిటన్ అమెరికాలు ఇండియాపై "అక్రమ ఒత్తిడి" తెస్తున్నాయని మన దేశంలోనూ పార్లమెంట్‌లోను కొన్ని పత్రికలు వ్రాసిన వార్తలనిజానిజాల గురించి ప్రశ్నించగా ప్రధాని ఇలా అన్నారు; వాటిని పరిశీలించ బూనటం, ఏదేమైనా ఇతర దేశాల చర్యలు సమంజసమైనవా కావా అనే విషయాన్ని చెప్పలేనటం నా పనికాదు

ఎలిజబెత్‌విల్లి, డిసెంబర్ 31

ఎలిజబెత్‌విల్లి పోరాటంలో ఒక భారత అధికారిని, సైనికుడిని కటాంగా దళాలు చంపివేశాయి.

ఆరేళ్లే వెనుక బడిన పోస్టాఫీసు

హైదరాబాదు, డిసెంబరు 31 (ఎ. ఎన్. యస్)

ఆంధ్ర ప్రదేశ్ అవతరించి ఆరేండ్లయినా. మెదక్ జిల్లా వర్గల్ గ్రామంలోని సబ్ పోస్టాఫీస్ పైన టప్పాఖానా సర్కారి అలీ అన్న పేరు గల బోర్డు యింకా అలాగే ఉంది.

ఒక ఉత్సవ సందర్భంలో ఆ గ్రామాన్ని నిన్న సందర్శించిన పత్రికా విలేకరులు ఈవిషయాన్ని నేడు ఇక్కడ జరిగిన పత్రికా గోష్ఠిలో పోస్టు మాస్టర్ జనరల్ దృష్టికితేగా, ఆ పేరును మార్చే విషయమై వెంటనే తగినచర్యలు చైకొన గలమని అన్నారు.

ప్రధాని నెహ్రూకు కృశ్చేవ్ సంవత్సరాది సందేశం

న్యూఢిల్లీ. డిసెంబరు 31 (పి. టి. ఐ)

"భారత సోవియట్ దేశాల స్నేహం నూతన సంవత్సరంలో మరింత దృఢంగా వర్ధిల్లగలదని ఆశిస్తున్నామని రష్యా ప్రధాని కృశ్చేవ్ నేడు ప్రధాని" శ్రీ నెహ్రూకు సంవత్సరాది సందేశాన్ని పంపారు,

సోవియట్ అధ్యక్షుడు బ్రెజ్నేవ్ కూడా రాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్‌కు నూతన సంవత్సర శుభకాంక్ష అను తెలిపారు

ఆర్ కె. నెహ్రూ రష్యా పర్యటన సహాయకారిగా ఉండగలదని ప్రధాని నెహ్రూ ఆశాభావం

న్యూఢిల్లీ, డిసెంబరు 31 (పి. టి.ఐ)

విదేశాంగ ప్రధాన కార్యదర్శి సోవియట్ సందర్శన, మన విదేశాంగ విధానాన్ని గురించి సోవియట్ ప్రభుత్వానికి బాగా వివరించడానికి తోడ్పడ గలదని ప్రధాని నెహ్రూ నేడు ఇక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో అన్నారు.

విదేశాంగశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూకు రష్యాను సందర్శించాల్సిందని రెండు. మూడు నెలల క్రితమే ఆహ్వానంవచ్చిందని,అత్యవసర పరిస్థితికారణంగాఆయనప్రయాణం వాయిదా పడ్డదని, ఆయన రష్యాకు వెళితే, మన విధానాలను గురించి వారికి స్వయంగా వివరించడానికి బాగా వీలుంటుందని యిప్పుడు భావిస్తున్నామని శ్రీ నెహ్రూ అన్నారు.

అద్యతన భవిష్యత్తులో మీరు మాస్కోను సందర్శించే అవకాశం ఉందా అని ఒక విలేకరి ప్రశ్నించిగా, ప్రస్తుతం అటువంటి ప్రతిపాదన ఏదీ లేదని, అవసరమయ్యే పక్షంలో, అమెరికా, బ్రిటన్ లేక యితర విదేశాలకు వెళ్ళినట్లుగానే తప్పక రష్యాకు కూడా వెళ్ళ గలమని, కాని అట్టి ప్రతిపాదన ఏదీ ఇప్పట్లో లేదని ప్రధాని సమాధానమిచ్చారు.

శ్రీమతి సిరిమావో

[1వ పేజీ తరువాయి]

చెప్పడానికి సభ జరిగినది.

శాంతియుత సహజీవనానికి ఆఫ్రో ఏషియా రాజ్యాలఐక్యతకు, చైనాభారత సరిహద్దు వివాదం ఒక సవాలు వంటిదని సిలోన్ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే నేడు ఇక్కడ అన్నారు.

కొలంబో సమావేశ ప్రతిపాదనలపై చైనా ప్రధానితో చర్చలు జరుపేందుకై ఆమె నేడు ఇక్కడకు చేరుకొన్న కొద్ది గంటలకు, చౌఎన్‌లై ఏర్పాటు చేసిన విందులో మాట్లాడుతూ ఆమె పై విధంగా అన్నారు

నేటి మధ్యాహ్నం శ్రీమతిబండారునాయకే చౌఎన్ లైతో తోలి సంభాషణలు జరిపారు. ఈ సంభాషణలు సహృద్భావ వాతావరణంలో సాగాయని నవచైనా వార్తా సంస్థ ప్రకటించినది.

సత్తెనపల్లి నియోజక వర్గంలో శ్రీ వావిలాల పాదయాత్ర

హైద్రాబాద్, డిసెంబర్ 31

శాసన సభ్యులు శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య సత్తెనపల్లి నియోజక వర్గంలోని తురకపాలెం, బాఖారం, రుద్రవరం, బలిజేపల్లి, ఉప్పలపాడా చల్లవల్లి, గణపవరం మున్నగు గ్రామాలలో పాదయాత్ర చేసి, బహిరంగసభల ద్వారా, గోష్ఠి ప్రసంగాల ద్వారా దేశరక్షణ ఆవశ్యకతను, ఆధికాహారోత్పత్తి సాధించవలసిన ఆవసరాన్ని ప్రజలకు వివరించి చెప్పారు. దేశరక్షణకై ప్రతి భారతీయుడు సంసిద్ధంగా వుండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నగరంలో నేడు

ఆంధ్రప్రదేశ్ యువజన సంక్షేమ సంస్థ సమావేశంలో కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ "పౌర రక్షణలో యువకుల పాత్ర" అను అంశంపై సాయంత్రం గుంటూరులోని మ్యూనిసిపల్ కళాశాలలో ఉదయం 11-30 గం.లకు ప్రసంగిస్తారు.

యుద్ధ విరమణ పరిస్థితి స్థిరమైనది కాదట

పెకింగ్. డిసెంబరు 31 (రాయిటర్)

ప్రస్తుత సరిహద్దు యుద్ధ విరమణ శాశ్వతమైన పర్యాసేమీ కాదనీ, చైనా నేడు ఇండియాకు జారీచేసిన కొత్త మెమొరాండంలో పేర్కొన్నది.

ఇండియా ఆయుధాలను అధికం చేసుకోవటం, యుద్ధ సన్నాహాలను తీవ్రతరం చేయటంపట్ల చైనా విమర్శించింది.

ఇండియా ఇటీవల జారీచేసిన మెమొరాండానికి సమాధానంగాదీన్ని విడుదల చేస్తూ చైనా ఏకపక్ష యుద్ధ విరమణ అమలువల్ల ప్రతిబంధకాలు లేనప్పటికీ, ఇండియా యుద్ధ విరమణ ఒప్పందాన్ని లాంఛనంగా అంగీకరించ లేదని పేర్కొన్నది.

సరిహద్దుప్రాంతాలలో చైనాదళాలు నెలరోజులనుండి ఉపసంహరణ కొనసాగిస్తున్నప్పటికీ, ఇండియా కవ్వింపు చర్యలు చైనా దృష్టిని, చైనా భారత సరిహద్దు వివాదం శాంతియుతపరిష్కారం కావాలని అఖిలమిస్రున్న ఆఫ్రికా ఆసియా దేశాల దృష్టిని ఆకర్షించగల పని ఈ మెమొరాండం పేర్కొన్నది.

నాలుగువేల పదాలతో కూడుకున్న ఈకొత్తమెమొరాండాన్ని నేటిఉదయం విలేఖరులకు. దౌత్య ప్రతినిధివర్గాలకు జారీచేశారు.

చిరకాలం నుండి వివాదగ్రస్తంగా వున్న ఈ సమస్యను పరిష్కరించే దృఢ్ఢతంతో ఈ వెలారాండంలో కొలంబోలో సమావేశమైన ఆరు ఆసియా ఆఫ్రికా దేశాల ప్రతిపాదనలను చైనా వాయకులతో చర్చించటానికి సిలోన్ ప్రధాని సిరిమావో బండారునాయకే రావటానికి 26 గంటల ముందే ఈ మెమొరాండం జారీచేశారు.

సెప్టెంబరు 8నాటి స్థానానికి చైనా వెళ్ళిపోయిన తర్వాత పంప్రదింపులు కొనసాగ గలవని ఇండియా పెట్టిన షరతు ఖచ్చితంగా అసంగీకార యోగ్యమని ఈమెమొరాండంపునరుద్ఘాటించింది

—నేటినుంచి—
ఇరవయ్యవ శతాబ్దపు వింత
హైదరాబాద్ వాసులకు సువర్ణావకాశం
"టెలివిజన్"
హైదరాబాద్‌లోని అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనంలో
ఒక ప్రత్యేక ఆకర్షణ
టెలివిజన్ థియేటరును సందర్శించడం మరువకండి
(N.S.A.)

4వ దిగ్విజయ సంయుక్త వారం!
మహబూబ్ ప్రొడక్షన్స్ (ప్రయివేట్) లిమిటెడ్ సమర్పించు
సన్ ఆఫ్ ఇండియా
(టెక్నికలర్ ప్రింట్ (గేవాకలర్ స్కోప్‌లో నిర్మించబడినది.)
దర్శకత్వం: మహబూబ్ సంగీతం: నౌషాద్
ప్యాలెస్ - హైదరాబాద్ అజంతా - సికిందరాబాద్
ఆటల సమయాలు: 2-00, 7-35, 10-45
లిబర్టీ-నాందేడ్
—కపూర్ చంద్ బ్రదర్స్ రిలీజ్—

గొప్ప నాటక ప్రదర్శనము
హైదరాబాద్ గాంధీ భవనం హాలులో
5-1-63 రాత్రి 10 గం. శనివారం
ది ఆంధ్రా ఆర్టిస్టు అసోసియేషన్ రిజిష్టర్డు నెం. 537
కురుక్షేత్రం
నటవర్గం: కె. రఘురామయ్య, పీసపాటి, అద్దంకి, పులిపాటి, బి. వి. రంగారావు, షేక్ మీరా, ఏ. యస్. ఆర్. అబ్బూరి శ్రీమతి సత్యవతీదేవి, కృష్ణవేణి నగైరా.
రేట్లు: 10.00. 5.00, 3.00. 2.00
2-1-63 తేదీ నుండి టిక్కట్లు యీ దిగువ సదవకాశించిన ప్రకారం అమ్మబడును. హైదరాబాద్-నాంపల్లి నెల్లూరు రెడ్డిమిలటరీ హోటల్ ఫోన్ నెం. 34006 వద్దనూ, బృందావన్ హోటల్ ఫోన్ నెం. 5904-5905-5906 వద్దనూ, సికింద్రాబాదు ఆనందభవన్ ఫోన్ నెం. 72723 వద్దనూ, నాటకం రోజు గాంధీభవనంవద్ద అమ్మబడును.

సంక్రాంతి విడుదల!
వీనుల విందైన సంగీతం, మరపురాని సన్నివేశాలతో
నిండిన మహోజ్వల సాంఘిక చిత్రం—
—కళాప్రపూర్ణ థియేటర్స్ వారి—
* ఇరుగు పొరుగు *
ఎస్. టి. రామారావు * కృష్ణకుమారి * జానకి * గుమ్మడి * రేలంగి
సంధ్య * నిర్మల * సి యస్. ఆర్. * బాలయ్య * శోభన్ బాబు
బాలకృష్ణ * గిరిజ * ఎల్. విజయలక్ష్మి * ఇ. వి. * పద్మజ
* నాగయ్య * రాజకుమారి

దర్శకత్వం	నిర్మాత	సంగీతం
బి. ఎస్. మూర్తి	సి. విజయసారథి	మాస్టర్ వేణు
సంభాషణలు	పాటలు	కెమెరా
కొండేపూడి	ఆరుద్ర-కొసరాజు	మల్లీయిరానీ

జంట నగరాలలో జనవరి 11న విడుదల!
సాగర్ మనోహర్ లక్ష్మి ప్రభాత్
హైదరాబాద్ సికిందరాబాద్ వరంగల్ ఖమ్మం
—వాణీ రిలీజ్—

ఆకాశవాణి

బుధవారం
2-1-1963

హైదరాబాద్-ఎ

405 - మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్ (విజయవాడ నుండి లే) 6-35 కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని 7-00 తెలుగులో వార్తలు 7-15 నేటివిశేషం 7-20 సంగీత శిక్షణ 7-30 హిందూస్థానీ సంగీతశిక్షణ: రాగ్ పూర్తి కల్యాణి 7-45 వి. ఆర్ ఖేడ్‌కర్: ఖయాల్ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ఎన్. లలితా కుమార్ వీణ 9-00 వార్తా ప్రసారం 9-05 ప్రసార సమాప్తి

మ: 11-40 ఉన్నత పాఠశాలలకు ఇండియా పురోగమము - చిత్రరంజన్, పెరంబూర్ ప్రసంగం హిందీ పాఠము పాఠశాలలనుంచి వచ్చిన వార్తలు 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి లే) 1-00 మహిళా సమాజం స్త్రీల కార్యక్రమ ముగ్గో ముగ్గో పాట కాసత్రద్ధ ప్రసంగం మీరుకోరినపాట మాతామహి మంగళం 1-30 వి ఆర్. ఖేడ్‌కర్: ఖయాల్ 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాద్ బి పలె 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాద్. బి పలె 2-30 ప్రసార సమాప్తి

సా: 4-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-20 కన్నడ శ్రోతలకు 7-00 తెలుగులో వార్తలు 7-15 హమారా కర్తవ్య ప్రసంగం (హిందీ) 7-30 ఉర్దూలో వార్తలు 7-45 హైదరాబాద్ బి పలె 8-30 వార్తా ప్రసారం (ఢిల్లీనుండిలే) 8-40 హైదరాబాద్ బి పలె 8-55 టూపిక్ ఆఫ్ ది డే 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లీనుండిలే 9-30 పలేల్ స్మారకోపన్యాసాలు (ఢిల్లీనుండి లే) 9-45 హైదరాబాద్ బి పలె 11-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

39.42 మీ (8355 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ పలె 7-45 ప్రసార సమాప్తి

49.02 మీ (6120 కిలోసై)

7-00 హైదరాబాదు ఎ పలె 9-05 ప్రసార సమాప్తి

12.0 మీ (7140 కిలోసై)

మ: 11-40 హైదరాబాద్ ఎ పలె 12-10 పరయెలిక్: నిలయవిద్వాంసుడు 12-30 హైదరాబాద్ ఎ పలె 2-00 వాతావరణ సూచన ఎస్. లలితా కుమార్: వీణ 2-30 ప్రసార సమాప్తి

30.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ పలె 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 సంగీతోత్సవం (మద్రాస్ నుండి రిలే) 8-15 వీణ 8-30 ప్రసార సమాప్తి

30.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ పలె 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 సంగీతోత్సవం (మద్రాస్ నుండి రిలే) 8-15 హైదరాబాద్ ఎ పలె 9-15 శాస్త్రీయసంగీత 9-30 సంగీతోత్సవం (మద్రాసు నుండి రిలే) 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాతం 6-35 భక్తిరంజని (హైదరాబాదు నుండి రిలే) 7-00 తెలుగులో వార్తలు 7-15 నేటివిశేషం 7-20 సంగీత శిక్షణ 7-30 మధుర మణి అయ్యర్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హైదరాబాద్ పలె 9-00 వార్తా ప్రసారం 9-05 ప్రసార సమాప్తి

మ: 11-30 పాస్టర్ గానము 11-40 ఉన్నత పాఠశాలలకు హైదరాబాదు నుండి రిలే) 12-10 జానపద గేయాలు శ్రామిక గేయాలు సమర్పణ: పేటూరి శంకరశాస్త్రి 12-30 కార్మికులకార్యక్రమము 1-00 మహిళా సమాజం (హైదరాబాద్ నుండి రిలే) 1-30 మజీమాల విభిన్న ప్రాంతముల సంగీతం 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 8-55 ప్రస్తుతాంశం 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఢిల్లీ నుండి రిలే 9-30 పలేల్ స్మారకోపన్యాసాలు (ఢిల్లీనుండి రిలే) 9-45 సంగీతోత్సవము (మద్రాస్ నుండి రిలే) 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మా పోషకులు, మిత్రులకు నూతనసంవత్సర నందర్భంగా హృదయపూర్వక
శుభాకాంక్షలందిజేస్తున్నాము
పెరసు రీక్రేడ్ చేయించుకొనడంవలన
అనవసర బాధ తప్పుతుంది — సొమ్ము ఆదా అవుతుంది
ఎలిఫెంట్ బ్రాండు రీ-బి